# విద్యార్థి వెలుగు

Volume III-Issue XII

December 2020



# తీర్పు

సంపాదకీయం



దావీదు కుమారుడైన అబ్షాలోము తన తండ్రి మీద తిరుగుబాటు చేసి మోసపూరితంగా రాజు అవ్వాలనుకున్నప్పుడు, ప్రాణాన్ని దక్కించుకోవడానికి యెరూషలేమును వదిలి దావీదు తన సేవకులందరితో పారిపోతాడు.

వారు వెళ్తూ బెన్యామీయుల ప్రాంతమైన బహూరీముకు వచ్చినప్పుడు ఆ ప్రాంతంలో నివసించే సౌలు కుటుంబానికి చెందిన, గెరా కుమారుడైన షిమీ ఎదురుపడి, దావీదు మీదను, అతని సేవకులందరి మీదను రాళ్ళు విసురుతాడు. అతడు దావీదు పక్కనే నడుస్తూ, "నరహంతకుడా, దుర్మార్గుడా, ఛీపో, ఛీపో, నీవేలవలెనని నీవు వెళ్ళగొట్టిన సౌలు ఇంటివారి హత్యను యెహోవా నీ మీదికి రప్పించి, యెహోవా నీ కుమారుడైన అబ్షాలోము చేతికి రాజ్యమును అప్పగించి యున్నాడు; నీవు నరహంతకుడవు గనుకనే నీ మోసములో నీవు చిక్కుబడి యున్నావని చెప్పి" శపిస్తాడు (2 సమూ 16:7). రాజుతో పాటు ఉన్న బలాఢ్యులలో ఒకడైన అబీషై, "ఈ చచ్చిన కుక్క నా యజమానివి, రాజువు అయిన నిన్ను శపిస్తాడా? నాకు అనుమతి ఇవ్వండి, నేను వాని తల ఛేదిస్తాను" అన్నాడు. అందుకు దావీదు, "...దావీదును శపింపుమని యెహోవా వానికి సెలవియ్యగా నీవు ఈలాగున నెందుకు చేయుచున్నావని ఆక్షేపణ చేయగలవాడెవడని" చెప్పి షిమీని చంపనియ్యలేదు. అయినప్పటికీ, అతడు రాళ్ళు విసురుతూ, ధూళి యెగురగొట్టుచుండెను.

షిమీ సౌలు కుటుంబానికి చెందినవాడు కావడంతో, దావీదు రాజుగా ఉండటం అతనికిష్టం లేదు. అందుకే దావీదు మీద కోపం, ఆక్రోశం. దావీదు యెరూషలేములో ఉన్నప్పుడు ఆయన్ను తిట్టే ధైర్యం షిమీకి లేదు. అందుకే దావీదు బయటకు వచ్చినప్పుడు, రాజుగా లేనప్పుడు షిమీ ఆయన వెంటపడి తిడుతున్నాడు. వాస్తవానికి, ఫిలిష్తీయులతో జరిగిన యుద్ధంలో శత్రువు చేత పట్టుబడకుండా తప్పించుకోవడానికి సౌలు తన కత్తి మీద పడి ప్రాణం తీసుకున్నాడే గానీ దావీదు హానిచేయలేదు (1 దిన 10:1-4). దేవుని ప్రణాళికను అర్థంచేసుకోక, రాజ్యం దావీదు స్వాధీనమైందన్న కక్షతో ఇప్పుడు అబ్షాలోము రాజ్యాన్ని స్వాధీనం చేసుకోవడం అవకాశంగా భావించి తన కోపాన్ని, శత్రుత్వాన్ని ప్రదర్శిస్తున్నాడు.

దావీదు మరలా రాజైన తరువాత షిమీ వచ్చి దావీదుని క్షమాపణ అడుగుతాడు (2 సమూయేలు 19:16,18-23). దావీదు కూడా అతడిని క్షమిస్తాడు. దావీదు మనుష్యులు అవకాశవాదియైన షిమీని చంపడానికి సెలవిమ్మని అడిగినా దావీదు మళ్ళీ నిరాకరించాడు. రాజు షిమీతో, "...నీవు చనిపోవని" ప్రమాణం చేశాడు. (2 సమూ 19:22-23). షిమీ తీర్పు నుండి తప్పించుకున్నాడని భావించాడు కానీ దావీదు పట్ల తన వ్యతిరేకతను కొనసాగించాడు. షిమీ ఇంకా బతికుండటానికి కారణం దావీదు తన ప్రమాణాన్ని గౌరవించడమే.

దావీదు తరువాత రాజైన సొలొమోను కూడా షిమీ పట్ల దయ చూపించి, అతనికి ఒక చివరి అవకాశాన్ని ఇచ్చాడు. సొలొమోను షిమీని పిలిపించి "నీవు యెరూషలేములో ఇల్లు కట్టించుకొని బయట ఎక్కడికైనను వెళ్ళక అందులో కాపురముండుము. నీవు ఏ దినమున బయలుదేరి కిద్రోను ఏరు వాగు దాటుదువో ఆ దినమున నీవు చచ్చుట నిశ్చయమని రూఢిగా తెలిసికొనుము, నీ ప్రాణమునకు నీవే ఉత్తరవాదివని" సెలవిచ్చెను. తన తండ్రిని దూషించిన వ్యక్తిని కనికరించి యెరూషలేములో ఆశ్రయమిచ్చాడు. ఆ ప్రకారం చేస్తానని చెప్పి షిమీ యెరూషలేములో అనేక దినాలు నివాసం చేశాడు. మూడు సంవత్సరాలు యెరూషలేములో సురక్షితంగా నివసించిన తర్వాత, తన దగ్గర నుండి పారిపోయిన తన ఇద్దరు సేవకులను తిరిగి తీసుకురావడానికి షిమీ గాతు వెళ్ళాడు. రాజాజ్ఞను లక్ష్యపెట్టక తనపై చూపిన దయను, కనికరాన్ని తేలికగా తీసుకున్నాడు. షిమీలో ఉన్న రాజాజ్ఞను లెక్కచేయని తత్వం, అవకాశవాదం, విరోధభావం వల్లనే చివరికి సొలొమోను అతడిని చంపిస్తాడు.

షిమీ ఎంత తిట్టినా దావీదు అతని యందు దయ చూపి క్షమించాడు. షిమీ లాగా మనం కూడా విశ్వానికి రాజైన దేవుని పట్ల విరోధభావం, మాట లెక్కచేయని గుణం, అవకాశవాదం, దేవుని ప్రణాళికను గుర్తించలేని తత్వం కలిగి మరణపు తీర్పునకు పాత్రులమైనాం. పశ్చాత్తాపంతో, దేవుని గొఱ్ఱెపిల్లగా మనకు బదులు సిలువలో బలిగావించబడిన యేసు క్రీస్తు పాదాలను చేరినప్పుడు దయ చూపి క్షమించాడు. అంతేకాకుండా, క్రొత్త జీవితాన్ని ప్రసాదించాడు. ఇప్పుడు దేవుని బిడ్డలంగా యేసుక్రీస్తు ప్రసాదించిన క్రొత్త జీవితాన్నిననుసరించి మనం నడుస్తున్నామా? లేక షిమీ లాగా క్షమించబడిన తరువాత కూడా పాత జీవితాన్నే కొనసాగిస్తున్నామా? పరిశీలించుకుందాం. హెబ్రీ 10:26-27లో "మనము సత్యమునుగూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాపములకు బలి యికను ఉండదు గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును." యూదా గోత్రపు సింహమైన యేసు క్రీస్తు తన రెండవ రాకడలో రాజుగా ప్రతి వానికి తీర్పు తీర్చరానైయున్నాడు. తీర్పు తీర్చబడటం తథ్యం! కావున మనం చేసే పనులు మంచివైన, చెడ్డవైనా తీర్పులోనికి వస్తాయనే గ్రహింపును కలిగియుందాం! ఆయన దయాగుణాన్ని, హెచ్చరికలను, ఆజ్ఞలను తేలికగా తీసుకోకుండా భయంతో ఆయన్ను సేవిద్దాం.

– కె. జాన్ భూషణం

**DECEMBER 2020**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

# విషయ సూచిక

| | |
|---|---|
| Jesus as Lamb and Lion | 4 |
| అభిరుచికి తగ్గట్టుగా... | 6 |
| ఇ.యు క్రిస్మస్ | 12 |
| మౌళిక విలువలు | 15 |
| Standing on the Promises | 24 |
| జాన్ బన్యన్ | 26 |
| Book Review | 29 |
| నాగర్ కర్నూల్ | 34 |
| పజిల్ | 36 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr.K.John Bhushanam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Barkatpura, Hyderabad
IFSC code - SBIN0007641
Kindly inform the office after depositing amount to Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 9491595765

**Note:** This account is only for VV & Literature purchases

Theme for
**Jan'21 : New Education Policy 2020 (NEP 2020)**
**Feb'21 : Fruit of the Spirit**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**







# JESUS AS LAMB AND LION

A man in front of our house cares for his 4 sheep everyday, takes them to graze and safely locks them in a room again, waiting for the right customer to buy them to be slaughtered for the feast or sacrifice. I wonder what life it is of these sheep being fed daily only to be fed to someone.

Why did Jesus symbolize himself to a Lamb? Whether the lamb of my neighbour is aware that it is born to be butchered or not, but Jesus the Lamb, knew his purpose. The Lion and the Lamb are the two contrasting images and names used in the scripture to describe Jesus Christ. Even here we find his principle of incarnation, a Creator trying to identify himself to his creation to help our finite minds understand the infinite God and his ways. His ways are unique that amaze us. Lamb symbolizes - a meek, simple, innocent and sacrificial animal; Lion symbolizes royalty, power, dominion and strength.

The name 'Lion of Judah' is used only once in the book of Revelation, whereas 'Lamb' is used 24 times in the book's 22 chapters. The Lion that became the Lamb to be crowned. Even C.S Lewis in his most famous books, Narnia, very beautifully depicts Jesus as the Lion "Aslan". In his imaginative and powerful way he shows how Jesus can be both 'a Lamb that had been slain' and 'the Lion of the tribe of Judah'.

## JESUS AS LAMB


### Sinless Lamb

John in John 1:29 testifies, "Look, the Lamb of God, who takes away the sin of the world!" For us, the world and the entire human race to be redeemed and delivered from the penalty, power and presence of sin, a sinless Lamb had to

be slaughtered on the altar. And Jesus, our Lamb became that perfect atonement to restore our relation with God our Father (I Peter 1:18-19).

### Sacrificial Lamb

In Heb.9:22, the law requires cleansing everthing with blood. “For without the shedding of blood there is no forgiveness.” Jesus became that Passover Lamb who came to this world to sacrifice himself on the cross for forgiveness of our sins. “It is finished” in the words of Jesus signifies what needed to be done was done and was done well. A perfect sacrifice by a perfect Lamb.



### Slain Lamb

In Isa.53:7, as a lamb silently surrenders and submits itself to be sheared and slain, Jesus though the Lion became Lamb to be oppressed and afflicted, was led like a sheep to be slaughtered, yet before its shearers was silent, he did not open his mouth. He humbled himself to the point of death so that we may enjoy his healing, joy, peace and resurrection. Because the Lamb was slain, he is worthy to open the scroll and its seven seals (Rev.5:5).

## JESUS AS LION

### Lion of Judah

In the story of Joseph, Judah his brother who persuades other brothers to sell Joseph rather than killing him, errs in Gen.28 but has a dramatic change of heart later in his life. In Gen.49:9-10, Jacob blesses Judah that the scepter and the ruler’s staff will not depart from Judah and his descendants. Matt. 1 begins with a detailed genealogy of Jesus, where we find Judah’s name. God has chosen Judah to be the ancestor of Israel’s line of kings including the promised Messiah. Jesus, the King of kings humbled himself to be born in a sinful, human race.

### Lion as the Judge

As Aslan, the Lion in C.S .Lewis’s Narnia, resurrects to win the final battle and establish his kingdom, so does Jesus the resurrected king with his resurrected saints is going to come in his glory, power, righteousness and majesty to reign and judge with faithfulness and justice (Rev.19:11).

### Lion as the Jubilant King

Jesus, the Lion of Judah after the triumphal victory over the Devil and Death will come as Jubilant King to establish His kingdom on this earth and be enthroned on the praises of his people forever (Rev.19:16).

Therefore in the Lamb we see Jesus as a humble, eternal Saviour and in the Lion we see Christ as powerful and eternal King.

May the Holy Spirit enable us to cultivate these attributes of Jesus in us:

**As a Lamb:** Humility, a servant’s heart, compassion and mercy.

**As a Lion:** Living as daughters and sons of King, conquerors, loving fiercely and living boldly.



- **Suzana Weston**,
Staff, Ranga Reddy



# అభిరుచికి తగ్గట్టుగా...



సన్నీ చాల మంచి విద్యార్థి, మంచి మార్కులు సాధించాడు. ఎన్నో అవార్డులను పొందాడు. ఏదో ఒకటి క్రొత్తది చేసి ప్రపంచానికి పరిచయం చేయాలనేది తన తపన. ఐతే తన కుటుంబ నేపథ్యం బట్టి చదువు అయిన వెంటనే ఉద్యోగం చేయవలిసిన పరిస్థితి. అందుకని వచ్చిన అవకాశం వదులుకోకుండా ప్రతినెలా జీతం వస్తుంది కదా అని వెంటనే ఉద్యోగంలో చేరిపోయాడు. మొదట్లో చాల మంచిగానే ఉందనిపించింది, నెలాఖరుకల్లా జీతం వచ్చేస్తుంది, ప్రతినెలా ఇంటికి డబ్బులు పంపిస్తున్నాడు, కానీ ఏదో తెలియని అసంతృప్తి సన్నీని వెంటాడుతుంది. చేస్తున్న ఉద్యోగంలో పెద్దగా నేర్చుకునేది లేక రాను రాను పని మీద ఆసక్తి తగ్గిపోయింది. చదివిన చదువుకు చేస్తున్న పనికి పొంతనలేకపోవడవంతో అనుభవం పెరుగుతుంది కాని అది భవిష్యత్తుకు ఉపయోగపడేదిగా లేదు. ఒకొక్కసారి చదుకున్న రోజుల్లో తనకున్న 'అభిరుచి' గుర్తుకు వస్తూ తనను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. ఉద్యోగం వదలలేక తన అభిరుచిని నెరవేర్చుకొనలేక నిస్సత్తువుగా, నిర్జీవంగా మారిపోయింది సన్నీ దినచర్య.

మొదటి అడుగులు చాల ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అన్నది మర్చిపోకూడదు. దేవునిని తెలుసుకున్నాక, మన ఆత్మీయ జీవితం ఒక్కటే కాదు ఇహలోక పరంగా కూడా మనలను ఎటువంటి జీవన విధానంలోకి దేవుడు వెళ్లాలని కోరుకుంటూన్నాడో ఆయన పాదాల వద్ద కూర్చొని, మనకు ఇవ్వబడిన తలాంతులను బట్టి మన 'హాబీ'లను ఎంచుకోవాలి. అవే మెల్లగా మన 'అభిరుచులు'గా మారుతుంటాయి. "మరియు వాటియందు మనం నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము" అని ఎఫెసీ 2:10 లో చెప్పబడినట్లుగా గొప్ప దేవుడు మనకు కావలసిన 'సామర్థ్యాల'ను ముందే అనుగ్రహించినట్లుగా చూడగలం. కళాశాలలో చదువుతున్నప్పుడు (6 సం॥లు) మన జీవన విధానం ద్వారా క్రీస్తును చూపించి మంచి జ్యోతులుగా ఉండాలని దేవుడు కోరుకుంటున్నట్లుగానే తరువాత కూడా (మిగిలిన జీవిత మంతా) మనం ఎక్కడ ఉన్నా ఏమి చేసిన ఆయనను చూపించే జ్యోతులుగా ఉండాలని కోరుకుంటున్నాడు. కాబట్టి సంపాదన నిలకడగా ఉందిలే అని ఆ ఒక్కటే చూసుకొని ముందుకు వెళ్తే ఆ సంతోషం ఎంతో కాలం నిలవదు, చేసే పనిలో సంతోషం లేదా పనిలో సంతృప్తి లేకపోతే అది కూడా మన కలలకు (అభిరుచికి) దగ్గరగా లేకపోతే ముందుకు వెళ్ళడం కష్టమే.

చదువుకొనే రోజుల్లో చాల ఆలోచనలు వస్తూ ఉంటాయి, రాను రాను వాటిలో కొన్నిటిని మన

అభిరుచులుగా (Passion) ఫీల్ అవుతూ ఉంటాం. సొంత కంపెనీ పెట్టి మంచి ఎంట్రాప్రెన్యూర్‌గా ఎదగాలని, సివిల్స్‌లో 'ఐఎయస్', 'ఐపియస్' లేదా 'గ్రూప్స్ I ఆఫీసరు'గా ఉండాలని, మంచి 'మూజ్యిషియన్'గా క్రొత్త సంగీతాన్ని యువతకు పరిచయం చేయాలని, పేరుగాంచిన 'యూట్యూబర్'గా లేక 'క్రియేటివ్ వీడియోగ్రఫీ' చేయాలని, దేవుని కోసం 'మంచి ఇవాంజలిస్ట్' గా సువార్తను బలంగా ప్రజలలోకి తీసుకొని వెళ్ళాలని ఇలా చాలానే ఉంటాయి. ఐడియాస్ ఉన్నంత మాత్రాన సరిపోదు. అందరికి ఐడియాస్ వస్తుంటాయి, అంత మాత్రాన గొప్పవారు కాలేరు. తగినటువంటి శ్రమ, అంకితభావం, పట్టుదల మరియు క్రమశిక్షణ ఎంతో అవసరం. ప్రతిఒక్కరికి ఏదో ఒక అభిరుచి ఉంటుంది కానీ దాని నెరవేర్చుకొనేవారు (లేక) దానికి దగ్గరగా జీవించే వారు చాలా కొద్దిమందే. ముఖ్యమైన కొన్ని అభిరుచులను మరియు వాటిని నెరవేర్చుకుంటూ దేవుని మహిమ పరచే విధానం చూద్దాం.

## 1. స్టార్ట్ అప్స్ మరియు ఎంట్రాప్రెన్యూర్షిప్

నాకు ఏదోక క్రొత్తదాన్ని కనుగొని ఒక మంచి ఎంట్రాప్రెన్యూర్‌గా ఎదిగి కొంతమందికి ఉద్యోగాలు కల్పించి సమాజాన్ని ప్రభావితం చేయాలని నా అభిరుచి! దీనికి తగిన గ్రౌండ్ సిద్ధం చేసుకోవాలి, అంకితభావంతో పని చేయాలి. ఎంట్రాప్రెన్యూర్షిప్ అనేది చాల రిస్క్‌తో కూడుకున్నది. మన ఐడియా ఒక ప్రొటోటైప్‌గా మారి అది ఒక ప్రోడక్ట్‌గా బయటికి రావడానికి, బ్రేక్ ఈవెన్ (అప్పటివరకు పెట్టిన ఖర్చులకి పోగా కొంత లాభం వచ్చే పరిస్థితి) కు రావడానికి కొంత సమయం పడుతుంది. దీనికి మన సమయం, శక్తితో పాటు కొంత ధనం కావాలి. వీటిన్నటిని బేరీజు వేసుకొని, ఉండే రిస్క్‌ని తట్టుకొని మందుకు వెళ్లగలిగితే దాని ఫలాన్ని చూడగలం. ఐతే అన్నిసార్లు మనకు లాభాన్ని ఇచ్చే ఫలితం వస్తుంది అనుకోలేం. అందుకే చాల స్టార్ట్ అప్స్ ప్రపంచానికి తెలియకముందే షట్ డౌన్ అవుతున్నాయి. కానీ అన్ని స్టార్ట్ అప్స్ ఫెయిల్ అవుతాయి అని చెప్పలేం. అలా అనుకుంటే ఇప్పుడు మనం చూస్తున్న క్రొత్త క్రొత్త గాడ్జెట్స్ కానీ యాప్స్





కానీ ఉండేవి కాదు. మన ఐడియాని ప్రొటోటైప్‌గా మార్చి నిరూపించగలిగితే, ఇన్వెస్టర్లు వస్తారు లేక బ్యాంకు లోన్ ఇస్తుంది, గవర్నమెంట్ కూడా 'ఎంఎస్ఎంఇ' ల ద్వారా ప్రోత్సహిస్తుంది. మంచి ఐడియాస్ ఉంటే ఎంట్రాప్రెన్యూర్ అవ్వాలని అనే అభిరుచిని విడిచిపెట్టకూడదు, చదువు ముగించిన వెంటనే కాకపోయినా, వేరే ఉద్యోగం చేస్తూ కూడా కొంత డబ్బు సమకూర్చుకోని ప్రయత్నం చేయవచ్చు. ఐతే ఆ ఉద్యోగం నీ ఐడియాని అమలు చేయడానికి కావలిసిన మెళుకువలు నేర్పేదిగా ఉండాలి. దేవుడు నిన్ను ఒక మంచి ఎంట్రాప్రెన్యూర్‌గా ఉండాలని అయన చిత్తమని నీకనిపిస్తే తప్పకుండా ముందుకు వెళ్ళవచ్చు, ఎందుకంటే అందరివల్ల ఇది సాధ్యం కాదు.

## 2. ప్రభావవంతమైన స్థానాలలో ఉండాలనే అభిరుచి (సివిల్స్, గ్రూప్స్ ఆఫీసర్)

నేను ఒక 'ఐఎయస్', 'ఐపియస్' లేదా 'గ్రూప్ I ఆఫీసర్' అయితే సమాజానికి మరి ముఖ్యంగా పేదలకు నేరుగా సహాయం చేయవచ్చు. అంతే కాకుండా సువార్తకు అనుగుణంగా కొన్ని సంస్కరణలు తెస్తాను. ఇది చాల మంచి అభిరుచి, అయితే దీనికి కనీసం 3 నుండి 5 సంవత్సరాలు పట్టవచ్చు. ఈ సమయంలో మరి ఏ ఇతర కట్టుబాట్లు లేకుండా ఎంతో కష్టపడి నిబద్ధతతో ప్రయాత్నించాలి. చాల మంది దీనిని మొదట్లో ఎంతో ఆసక్తితో మొదలు పెడతారు కానీ రాను రాను తగిన విధంగా ప్రయత్నం చేయరు, కష్టపడరు చివరికి తగిన ఫలితం రాక ఎంతో ఒత్తిడికి లోనవుతారు. "నేను సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నాను" అని చెప్పుకోవడానికి చాల గొప్పగా అనిపిస్తుంది కానీ ఈ అభిరుచిని నెరవేర్చుకోవడానికి నిజంగా నాలో అవసరమైన కనీస అర్హతలు ఉన్నాయా లేదా చూసుకోవాలి అదేవిధంగా బాగా శ్రమించాలి. దీనికి బైబిల్ గ్రంథంలో దానియేలు గొప్ప ఉదాహరణ. ఆయన ఎంత కష్టపడ్డాడో, దేవుని కోసం సవాలుగా తీసుకోని ఎంతగా ప్రయత్నించాడో చూడవచ్చు. ఈ విధానంలో తాను ఎదుర్కున్న పరిస్థితులను గమనించగలం. మరికొంతమందికి ప్రభుత్వ విభాగాలలో పని చేయాలనే అభిరుచి ఉంటుంది. మిగిలిన వారితో పోలిస్తే జీవం గల దేవుడు మన పక్షమున ఉన్నాడు కాబట్టి రెట్టించిన

ఉత్సాహంతో ప్రయత్నం చేయవచ్చు. ఇలాంటి అభిరుచులు ఉన్నవారు మనవాళ్ళు చాల మంది కనిపిస్తారు కానీ నిజంగా ఆయా స్థానాలలో దేవుని బిడ్డలు ఉండి పనిచేస్తుంటే చూడాలి అని మనలో చాల మందికి అనిపిస్తుంది. ఇది సాధించలేని అభిరుచి ఐతే కాదు. మరికొంత మంది వారు ప్రార్థించి, ఆశించి, ప్రయత్నించిన అభిరుచిలోకి వెళ్లిన, ముందున్న ఉత్సాహం ఉండదు, నులి వెచ్చని స్థితిలోకి వెళ్ళిపోతారు, జ్యోతులుగా వెలగవలసిన స్థానాలలో ఉండి కూడా ఇతరులను బట్టి రాజీపడి మరియు మెటీరియలిస్టిక్ జీవన విధానంలోకి వెళ్లి కనుమరుగైపోతున్నారు. ఇది చాల విచారకరం!!!



### 3. యంయన్‌సి/ కార్పొరేట్ వరల్డ్‌లో ఉన్నత స్థాయి

మరికొంత మందికి యంయన్‌సిలో పని చేస్తూ ఉన్నతమైన స్థానంలోకి వెళ్లాలని ఆశ లేక అభిరుచి ఉంటుంది. ఇలా జరగాలంటే మొదట కొన్ని మెళుకువలు రూపొందించుకోవాలి, తప్పకుండా ప్రోగ్రామింగ్ లేదా లాజికల్ థింకింగ్ మీద వర్కౌట్ చేయాలి. సబ్జెక్టులోని ప్రాథమిక విషయాలలో పట్టు సాధించడం ఎంతో అవసరం. ఒకవేళ క్యాంపస్ హైరింగ్‌లో లేదా ఆఫ్ క్యాంపస్‌లో ఏదైనా కంపెనీలో అవకాశం వస్తే మంచి విభాగంలోకి లేక మన స్కిల్స్‌ను పదును పెట్టే డొమైన్‌లోకి వెళ్ళే విధంగా ట్రైనింగ్ సమయంలోనే మనలను మనం నిరూపించుకోవాలి. నిజంగా కార్పొరేట్ వరల్డ్‌లో మంచిగా ఎదుగుతూ మన అభిరుచిని నెరవేర్చుకోవాలి అంటే ఈ 6 నెలల సమయం చాల ప్రాముఖ్యమైనది. లేకపోతే అనుభవం పెరుగుతుంది కానీ పోను పోను మనం ఔట్ డేట్ అయిపోతాం.

ఏ రంగంలోనైనా మొదటి కొన్ని సంవత్సరాలే మనం నేర్చుకుంటాం, అదే మన మిగిలిన జీవితాన్ని శాసిస్తుంది. కొంతమంది దీనిని గమనించక జీతం వస్తుందిలే అని టైంపాస్ చేస్తారు. తమ అభిరుచిని నెరవేర్చుకోవడానికి అందివచ్చిన అవకాశాన్ని వృధాగా వదిలేస్తారు తరువాత బాధపడతారు, దానివల్ల ప్రయోజనంలేదు. అన్ని ఉన్నా (ధనం, స్టేటస్, లగ్జరీ) ఇంకా ఏదో కావాలి అని తపించే ఈ కార్పొరేట్ వరల్డ్‌లో మక్కువతో పని చేస్తూ ఆయన కోసం జ్యోతులుగా వెలిగేవారు, ముందుండి నడిపించేవాడు తప్పకుండా అవసరం.

### 4. వృత్తి పట్ల అభిరుచి

### క్రీడలు/సంగీతం/ షార్ట్ ఫిల్మ్స్ / యూట్యూబర్ / వీడియోగ్రఫీ మొదలైనవి

ప్రస్తుత దినాలలో ఆదరణ పొందుతున్నవి మరికొన్ని ఉన్నవి. ఇవి అంత ప్రాబల్యం ఉన్నవిగా కనిపించకపోయిన, ప్రస్తుత దినాలలో యువత అదొక అభిరుచిగా ముందుకు వెళ్తున్నారు. అదే వారి కెరీర్‌గా కూడా మలచుకొంటున్నారు. ఇంతక ముందు దశాబ్దంలోనైతే వీటిని అంతగా ప్రోత్సహించేవారు కాదు కానీ ఇప్పుడు







పెద్దలు కూడా ప్రోత్సహిస్తున్నారు. ఉదాహరణకు క్రొత్త తరం వారిని ఆకట్టుకొనేలా సంగీతం చేయడం, ప్రొఫెషనల్ వీడియోగ్రఫీ, సోషల్ మీడియాలో యూట్యూబర్ అని కొత్త క్రొత్త వాటిని పరిచయం చేయడం, షార్ట్ ఫిల్మ్ తీయడం ఇలా చాలా అభిరుచులు బయటికి వస్తున్నాయి. ఇలాంటి అభిరుచులు నేరవేర్చుకోవడానికి అంకితభావం, సహనం మరియు కష్టపడే తత్వం ఏంతో అవసరం. అందరికి వీటి మీదే ఫోకస్ పెట్టి వేరే ఉగ్యోగం లేకుండా ముందుకు వెళ్లే అవకాశం ఉండకపోవచ్చుకాని, వేరే ఉగ్యోగం చేస్తూ కూడా వీటిని అంది పుచ్చుకోవచ్చు. కాకపోతే ఇంకా ఎక్కువ శ్రమించాలి. ఉదాహరణకు దావీదు గొర్రెలను కాస్తూ కూడా తనకివ్వబడిన తలాంతుని పదునుపెట్టాడు. అదే ఆయనను రాజు ముందు నిలబెట్టింది. ఆ విధంగా కాలక్రమేణా, దేవుడు నడిపించిన దాన్ని బట్టి మిగిలిన వాటిని వదిలిపెట్టి ఇదే అభిరుచిని అందిపుచ్చుకోవడానికి మార్గం సుగమం చేసుకోవచ్చు.

లేఖనాలు గమనిస్తే యోసేపు, దానియేలు, దావీదు, నెహెమ్యా, పౌలు దేవుడు వారికిచ్చిన తలాంతులను చక్కగా పెంపొందించుకొని దేవుని చిత్త ప్రకారం ఆయా రంగాలలో మంచి ప్రభావంతమైన స్థితిలోకి వెళ్లి ఆయనను మహిమ పరచినట్లు చూస్తాం. ఒకసారి వారి జీవితాలలోకి తొంగి చూస్తే అందరు కూడా ఎన్నో కష్టమైన పరిస్థితులలో నుండి వెళ్లి బాగా శోధించబడినట్లుగా, ఆ తరువాతనే మంచి సువర్ణంగా మార్చబడినట్లుగా, దేవునికి మహిమ తెచ్చినట్లుగా గమనించగలం. వీరందరిలోను ఒక్కటి మాత్రం ప్రత్యేకంగా చూడగలం, వారు ఎటువంటి పరిస్థితిలో ఉన్నా దేవునిని మర్చిపోలేదు, నులివెచ్చని స్థితికి వెళ్ళలేదు కానీ ఆయన సన్నిధిలో ఎప్పటికప్పుడు సరి చేసుకుంటూ ముందుకు వెళ్ళారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక అభిరుచి తప్పకుండా ఉంటుంది, దప్పిగల వాటిని దేవుడు తృప్తిపరచినట్లుగా ఆయనకు దగ్గరగా ఉంటూ ఎప్పటికప్పుడు ఆయన నడిపింపుకు లోబడితే ఎలాంటి అభిరుచినైన సుగమం చేయవచ్చు. “యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు వారు పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు అలయక పరుగెత్తుదురు సొమ్మసిల్లక నడిచిపోవుదురు” అని యెషయా 40:31లో చెప్పబడినట్లు ఆయన చిత్తప్రకారమైన ఏ అభిరుచిని అయినా ముందుకు తీసుకువెళ్ళవచ్చు.

– దాసరి అనీల్ కుమార్,

హైదరాబాద్

NEWS ALERTS

తెలంగాణలో ఉద్యోగ కల్పనకు ఉద్దేశించిన డిజిటల్ యాప్ 'డీట్' అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ కంజ్యూమర్ క్రెడిట్ రిపోర్టింగ్ ఏజెన్సీ ఎక్విఫాక్స్‌తో చేతులు కలిపింది. ఈ ఒప్పందం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగడంతోపాటు, డిజిటల్ యాప్‌లో సేవల విస్తరణ, ఉద్యోగార్థుల ఐటీ వెరిఫికేషన్, ఉద్యోగాల కల్పన సులభం కానుంది. డిజిటల్ యాప్‌లో నమోదైన నిరుద్యోగులు ఎక్విఫాక్స్ ద్వారా రిజిస్టర్ అయిన సంస్థల నుంచి రుణ సదుపాయం పొందేందుకు వీలు కలుగుతుంది. ఈ భాగస్వామ్యం పట్ల తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు.

* * * * * * * * * * * * * *

## సీ-డ్యాక్, హైదరాబాద్‌లో వివిధ ఖాళీలు

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ-డ్యాక్) ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం ఖాళీలు:** 13

**పోస్టులు-ఖాళీలు:** 1) ప్రాజెక్ట్ మేనేజర్-05 2) ప్రాజెక్ట్ ఇంజినీర్-03 3) ప్రాజెక్ట్ అసోసియేట్-05

**అర్హత: 1) ప్రాజెక్ట్ మేనేజర్(ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ సైబర్ సెక్యూరిటీ):** సంబంధిత విభాగాల్లో బీఈ/ బీటెక్/ ఎంసీఏ/ తత్సమానం డిగ్రీ/ పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉత్తీర్ణత, సైబర్ ఫోరెన్సిక్/ నెట్ వర్క్/ సీడీఆర్ ఫోరెన్సిక్, కంప్యూటర్ ఫోరెన్సిక్ టూల్స్ అండ్ టెక్నిక్స్, లూనిక్స్, యూనిక్స్, విండోస్ సర్వర్ విండోస్ వర్క్‌స్టేషన్, రూటర్స్/ ఫైర్‌వాల్ మేనేజ్‌మెంట్ స్కిల్స్ తో పాటు అనుభవం ఉండాలి.

**2) ప్రాజెక్ట్ ఇంజినీర్(ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ సర్వీస్):** సంబంధిత విభాగాల్లో బీఈ/ బీటెక్/ ఎంసీఏ/ తత్సమానం డిగ్రీ/ పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉత్తీర్ణత, టెస్టింగ్ ఆఫ్ వెబ్ అప్లికేషన్స్, కమ్యూనికేషన్స్ స్కిల్స్‌తో పాటు మొబైల్ అప్లికేషన్స్ వెబ్ సర్వీస్, నెట్‌వర్కింగ్ సెక్యూరిటీ అసెస్‌మెంట్, వోల్నరబులిటీ అసెస్‌మెంట్, లాగ్ ఎనాలసిస్ స్కిల్స్‌తో పాటు అనుభవం ఉండాలి

**3) ప్రాజెక్ట్ అసోసియేట్:** సంబంధిత విభాగాల్లో బీఈ/ బీటెక్/ ఎంసీఏ/ తత్సమానం డిగ్రీ/ పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉత్తీర్ణత, జావా, ఎంఎస్‌క్యూఎల్ స్కిల్స్‌తో పాటు అనుభవం ఉండాలి.

**వయసు:** దరఖాస్తులు పంపేనాటికి 35 ఏళ్లు మించి ఉండకూడదు. ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ/ పీడబ్ల్యూ వారికి వయసు సడలింపు ఉంటుంది

**ఎంపిక విధానం:** రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.

**దరఖాస్తుకు చివరి తేది:** 01.01.2021.

* * * * * * * * * * * * * *

## ఇండియన్ నేవీలో 210 పీసీ, ఎస్ఎస్‌సీ ఆఫీసర్లు

ఇండియన్ నేవీ.. వివిధ బ్రాంచుల్లోని పర్మనెంట్ కమిషన్ (పీసీ), షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ఆఫీసర్ పోస్టుల భర్తీకి అవివాహిత పురుషులు, మహిళల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం పోస్టుల సంఖ్య:** 210

**బ్రాంచులవారీ ఖాళీలు:**

1) ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ (ఎస్ఎస్‌సీ): 122 పోస్టులు 2) టెక్నికల్(ఎస్ఎస్‌సీ): 70 పోస్టులు 3) ఎడ్యుకేషన్ బ్రాంచ్: 18 పోస్టులు

**ఖాళీలున్న విభాగాలు:** పైలట్, అబ్జర్వర్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్, లాజిస్టిక్స్, ఎడ్యుకేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, టెక్నికల్ (ఇంజినీరింగ్ అండ్ ఎలక్ట్రికల్).

**కోర్సు ప్రారంభం:** జూన్ 2021

**శిక్షణ కేంద్రం:** ఇండియన్ నేవల్ అకాడమీ (ఐఎన్ఏ), ఎజిమళ, కేరళ.

**అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్, ఎంఎస్సీ, బీఎస్సీ, బీకాం బీఎస్సీ (ఐటీ), పీజీ డిప్లొమా/ ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ (ఐటీ), డీజీసీఏ జారీ చేసిన కమర్షియల్ పైలట్ లైసెన్స్. నిర్దేశించిన శారీరక ప్రమాణాలు తప్పనిసరి.

**ఎంపిక విధానం:** కోవిడ్-19 కారణంగా ఇండియన్ నేవీ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించకుండా అకడమిక్ మెరిట్ ద్వారా షార్ట్‌లిస్టింగ్ చేస్తారు. షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ, మెడికల్ టెస్ట్ నిర్వహిస్తారు.

**ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ షెడ్యూల్:** ఫిబ్రవరి 21, 2021 నుంచి.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్

**ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం:** 18.12.2020

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** 31.12.2020

* * * * * * * * * * * * * * *

## ఐబీలో 2000 ఏసీఐఓ పోస్టులు

భారత ప్రభుత్వ హోం మంత్రిత్వశాఖకు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) జనరల్ సెంట్రల్ సర్వీస్ విభాగానికి చెందిన కింది గ్రూప్ సి (నాన్ గెజిటెడ్, నాన్ మినిస్టీరియల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ (ఏసీఐఓ)- గ్రేడ్-2/ ఎగ్జిక్యూటివ్**

**మొత్తం ఖాళీలు:** 2000

**కేటగిరీల వారీగా ఖాళీలు:** అన్‌రిజర్వ్‌డ్-989, ఈడబ్ల్యూఎస్-113, ఓబీసీ-417, ఎస్సీ-360, ఎస్టీ-121.

**అర్హత:** ఏదైనా గ్రాడ్యుయేషన్/ తత్సమాన ఉత్తీర్ణత.

**వయసు:** 18-27 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయసులో సడలింపు ఉంటుంది.

**ఎంపిక విధానం:** రాత పరీక్ష(ఆన్‌లైన్), ఇంటర్వ్యూ ఆధారంగా.

**పరీక్షా విధానం:**

**టైయర్-1:** ఆన్‌లైన్ పద్ధతిలో టైర్-1 పరీక్ష ఉంటుంది. దీనిని 100 మార్కులకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహిస్తారు. దీన్ని 5 విభాగాలుగా విభజించి విభాగానికి 20 ప్రశ్నల చొప్పున(ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు) ఇస్తారు. పరీక్షా సమయం ఒక గంట. విభాగాలు కింది విధంగా..

1) జనరల్ అవేర్‌నెస్

2) క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్

3) న్యూమరికల్/ అనలైటికల్/ లాజికల్ ఎబిలిటీ అండ్ రీజనింగ్

4) ఇంగ్లీష్ లాంగ్వేజ్

5) జనరల్ స్టడీస్

**టైయర్-2:** ఇది డిస్క్రిప్టివ్ పద్ధతిలో ఉంటుంది. దీన్ని మొత్తం 50 మార్కులకు నిర్వహిస్తారు. ఇందులో 30 మార్కులకు ఎస్సే రైటింగ్ ఉంటుంది. మిగిలిన 20 మార్కులకు ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ అండ్ ప్రేజెస్ రైటింగ్ ఉంటాయి. దీనికి పరీక్షా సమయం ఒక గంటగా కేటయించారు.

**టైయర్-3:** ఇందులో ఇంటర్వ్యూ ఉంటుంది. దీన్ని మొత్తం 100 మార్కులకు నిర్వహిస్తారు.

దీనికి నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి 1/4 మార్కులు కట్ చేస్తారు.

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్షా కేంద్రాలు:**

**తెలంగాణ:** హైదరాబాద్, కరీంనగర్, వరంగల్.

**ఆంధ్రప్రదేశ్:** గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం.

అభ్యర్థులు గరిష్ఠంగా మూడు పరీక్షా కేంద్రాలు ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.

**దరఖాస్తుకు చివరి తేది:** 09.01.2021. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్

**ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం:** 18.12.2020

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** 31.12.2020

ఈ సమాచారం ఈనాడు ప్రతిభ నోటిఫికేషన్స్ నుండి సేకరించడమైనది




# ఇ.యు క్రిస్మస్

"లోకాలనేలే రక్షకుడు జన్మించే ఈనాడే
భువిపైన పాపుల బ్రోచుటకై మనుజావతారుండై"

ఈ పాటను నా రింగ్ టోన్‌గా పెట్టినప్పటి నుండి... లాస్ట్ ఇయర్ హాస్టల్‌లో జరిగిన ఇ.యు క్రిస్మస్ బాగా గుర్తుకొస్తుంది. ఎంత బాగా జరిగింది. ట్రాక్ పెట్టుకొని ఈ సాంగ్స్ అన్ని ప్రాక్టీస్ చేశాం. అన్ని సాంగ్స్ బాగా వచ్చాయి. అన్నిటికంటే ఎక్కువగా "లోకాలనేలే రక్షకుడు" సాంగ్ అందరికీ నచ్చింది. దాదాపు 200 మంది గర్ల్స్ అటెండ్ అయ్యారు. వార్డెన్ పర్మిషన్ ఇవ్వడం, గ్రాడ్యుయేట్ అన్నలు, అక్కలు సపోర్ట్ చేయడం వల్ల స్పీకర్ దగ్గర నుండి స్నాక్స్ వరకు అన్ని పనులు చకచకా జరిగిపోయాయి.

'డెకరేషన్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డెకరేషన్ విషయంలో క్రిస్టియన్స్ మాత్రమే కాదు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మీటింగ్ తర్వాత (స్పీకర్ గా వచ్చిన) 'నందన' అక్కతో చాలామంది గర్ల్స్ కలిసి మాట్లాడారు. తరువాత ఫాలో అప్‌కు కూడా చాలామంది అటెండ్ అయ్యారు. పీజీ చేస్తున్న అక్క వాళ్ళు తరచూ వాళ్లతో మాట్లాడడం, వాళ్ల డౌట్స్ క్లియర్ చేయడం అన్ని చాలా అద్భుతంగా జరిగాయి. దేవుడు మానవుడిగా ఎందుకు రావాల్సి వచ్చింది ఆయనను సొంత రక్షకునిగా మన జీవితంలోకి ఆహ్వానించడం వలన మనకు కలిగే ఆశీర్వాదాలు ఏమిటి? ఈ విషయాలు వాళ్లు బాగా అర్థం చేసుకున్నారు. సాంగ్స్‌ని ఇష్టపడి ఇబియస్‌లకు కూడా చాలామంది వచ్చేవారు. సాంగ్స్ బుక్స్ వాళ్లకిచ్చి మేము పాడుతున్నప్పుడు వారు ఆ పాటలు వింటూ ఆ పాటలోని మాటలు చదువుతూ ఉంటారు. వారు అలా ఆసక్తిగా చదువుతూ, పాటలు వింటూ ఉంటే మా అందరికీ ఎంతో ఆనందం.

ఇలా ఆలోచిస్తూ ఉంటే నా సెల్ రింగ్ అయింది. "లోకాలనేలే రక్షకుడు జన్మించె ఈనాడే" అంటూ. సెల్ చేతికందుకొని ఆన్ చేసి చేయగానే "ఏంటే అర్పణ! కాలర్ ట్యూన్‌గా క్రిస్మస్ సాంగ్ పెట్టావు. 'ఆహా! మహానందమే, ఇహ పరంబులన్' ఎంత బాగుందో ఈ పాట. లాస్ట్ టైం మనం ట్రాక్ పెట్టుకొని పాడాం కదా! ఈ పాటలు వింటుంటే లాస్ట్ ఇయర్ క్రిస్మస్ గుర్తొస్తుందే. ఇప్పుడు అలా మనం చేయలేం కదా? ఆన్‌లైన్‌లోనే మనం ఇ.యు క్రిస్మస్ నిర్వహించలేమా? అలా చేస్తే బాగుంటుందా? చెప్పవే! మాట్లాడు" అంది మాన్య. మాట్లాడడానికి అసలు చాన్స్ ఉంటేనే కదా మాట్లాడేది? ప్రశ్నలు, జవాబులు నువ్వే మాట్లాడుతుంటివి అన్నాను నవ్వుతూ.

ఓకే ఓకే! ఒక విషయం చెప్పవే అర్పణ! మనము ఇప్పుడు క్రిస్మస్ చేయగలమా? లేదా త్వరగా చెప్పు. సాయంత్రం ఆరు గంటలకు మన వాళ్లందర్నీ కాన్ఫరెన్స్ కాల్‌లో యాడ్ చేస్తాను. మాట్లాడుకుందాం ఓకేనా? అంటూ ఫోన్ పెట్టేసింది. నేను నవ్వుకుంటూ ఆలోచనల్లో పడ్డాను. అవును అలా చేయొచ్చా? అనుకున్నట్లుగానే సరిగ్గా 6 గంటలకు అందరిని కాన్ఫరెన్స్ కాల్‌లో కలిపింది మాన్య. అసాధ్యురాలు... అనుకున్నది చేసే వరకు నిద్రపోదు అనుకుంటూ కాల్ లిఫ్ట్ చేశా! అంతే కొండ మీద నుంచి రాళ్లు దొర్లుతూ... క్రింద పడుతున్నట్లు మాటలు, నవ్వులు, జోకులు... అచ్చంగా హాస్టల్లో లాగానే. మ్యూట్ చేసుకోమంటే వినరే! మాటలే మాటలు... మ్యూట్ చేసుకోండి... యువర్





వాయిస్ ఈస్ ఎకోయింగ్ అంటూ అరుస్తూనే ఉంది మాన్య. ఒక్కొక్కరూ నెమ్మదిగా మ్యూట్ చేసుకున్నారు. అబ్బా! పెద్ద తుఫాను వచ్చి వెళ్ళినట్లుంది అంది మాన్య. అబ్బబ్బా! తుఫాన్ తరువాత కలిగే ప్రశాంతత అన్న మాట నువ్వు అంది నవ్వుతూ! కరుణ.

ప్లీజ్, ప్లీజ్! స్టాప్. నేను ఒక ముఖ్య విషయం మాట్లాడడానికి మిమ్మల్ని కాన్ఫరెన్స్ కాల్‌లో కలిపా. మిగతావి తర్వాత మాట్లాడుదాం. మనం ఈసారి 'ఇ.యు క్రిస్మస్' ఎలా చేయగలం అంది. అందరూ ఆలోచనల్లో పడ్డారు. వాతావరణం గంభీరంగా మారిపోయింది. కొద్దిసేపటికి బ్యూలా తనను అన్‌మ్యూట్ చేసుకొని ముందుగా ప్రార్థన చేద్దాం అంది. ఓకే అంటూ అందరూ 'థమ్స్ అప్స్' చేశారు. ఓవర్ టు అర్పణ అంది మాన్య. ఓకే అంటూ, "దేవా! నీవు మాకు ఇచ్చిన ఈ మంచి ఆలోచనకై వందనాలు. మేము ఎలా చేయాలో ఎలా చేస్తే మీకు మహిమకరమో మీరు మమ్మల్ని గైడ్ చేయండి. గ్రాడ్యుయేట్ అక్క వాళ్లతో కలిసి మాట్లాడడానికి సాయం చేయండి" అంటూ ప్రార్థించాను. తర్వాత ఒక్కొకరు ప్రార్థించారు. ఎలా చేస్తే బాగుంటుందో ప్రార్థించి, ప్లాన్ చేసుకొని రండి. రేపు మీటింగ్‌లో మళ్ళీ కలుద్దాం. అక్క వాళ్ళని కూడా ఇన్వైట్ చేద్దాం అంటూ ముగించారు.

రాత్రంతా ఆలోచించాను. ప్రార్థించాను. ఏంటమ్మా ఇంకా పడుకోలేదు అంటూ అమ్మ లైట్ ఆపేసి వెళ్ళింది. చాలా సేపటికి నిద్ర పట్టింది.

తెల్లవారగానే ఆన్ లైన్ క్లాసులు, అసైన్మెంట్స్, ప్రాజెక్ట్ వర్కులు... ఊపిరి తీసుకోవడానికి కూడా టైమ్ ఉండదు అనిపించింది. "ఇంటి దగ్గరున్నా టైంకు భోంచేసేది లేదు" అని అమ్మ మాటలు వినిపిస్తున్నా, ఇచ్చిన అసైన్మెంట్ పూర్తి అయ్యే వరకు లేవలేదు. భోంచేసే సరికి మూడు దాటింది. అమ్మ మళ్ళీ మందలించింది. ఇలా తింటే ఆరోగ్యం పాడవుతుంది. సారీ మా! అంటూ క్రిస్మస్ గురించి ఆలోచించడం మొదలు పెట్టాను. అప్పటికే మాన్య జూమ్ లింక్ బిబియస్ గ్రూప్‌లో పెట్టింది.

మళ్ళీ సాయంత్రం 6 గంటలకు జూమ్ లింక్‌లో కలుసుకున్నాం (సూడెంట్స్) అంటే మా గ్రూప్‌తో పాటు ప్రియ అక్క, ఆశ అక్క, పావని అక్క, దీప అక్క కూడా వచ్చారు. ఒకరినొకరు విష్ చేసుకొని పలకరించు కొన్నాక క్రిస్మస్ విషయాలు మాట్లాడుకున్నాం. మంచి ఆలోచన రా మీది అంటూ అక్కవాళ్ళు మమ్మల్ని అభినందించారు. స్పీకర్ గురించి ఆలోచించాం. అలా ప్రతి రోజు దాదాపు ఆ వారమంతా కలిసి ఆలోచించి ప్రార్థించాం.



అన్నట్టు అమ్మ కూడా ప్రతిరోజు మీటింగ్‌కు అటెండ్ అయ్యి మంచి సలహాలు ఇచ్చింది. దేవుని సాయంతో పక్కా ప్రణాళిక సిద్ధమైంది. స్పీకర్, పాటలు, కొరియోగ్రఫీ, స్కిట్, గేమ్స్ ఏమి తక్కువ చేయలేదు ఒక్క స్నాక్స్ తప్ప. నాకున్న మంచి స్కిల్స్ ఉపయోగించి ఒక మంచి డిజిటల్ ఇన్విటేషన్ తయారుచేశా. అక్క వాళ్ళు కూడా ఓకే అన్నారు.

అనుకున్నట్లుగానే ఎవరి క్లాస్ మేట్స్‌ని వారు ఇన్వైట్ చేశారు. అటెండ్ అవ్వడం ఈజీనే కాబట్టి దాదాపు వందమంది గర్ల్స్ అటెండ్ అయ్యారు. చర్చి యూత్‌ని కూడా ఇన్వైట్ చేసాం. మాన్య, తేజశ్రీ ఇద్దరూ ప్రోగ్రాంను ఎంతో బాగా లీడ్ చేశారు. గ్రాడ్యుయేట్ అక్కలు వీడియో ఎడిటింగ్, స్క్రీన్ షేరింగ్ చేసే విషయాలు చూశారు ఎలాంటి టెక్నికల్ ఇష్యూస్ ఇబ్బంది పరచకుండా. బ్యూలా, అఖిల, హేమ, పల్లవి, ప్రిన్సీ వీళ్ళందరూ వాళ్ళ వాళ్ళ ఇళ్ళల్లో ఉండి చేసిన కొరియోగ్రఫీ అందరిని ఆకట్టుకుంది. ఒక చోటనే ఉండి చేశారా అన్న ఫీలింగ్ కలిగింది. ఇంకా స్కిట్ సంగతి చెప్పనవసరం లేదు. రాజేంద్ర నగర్‌లో ఉన్న కరుణ పిలిస్తే ఎల్బీనగర్‌లో ఉన్న మనీషా పలకడం, సంగారెడ్డిలో ఉన్న తన్వి మాటకు రంగారెడ్డిలో ఉన్న జయ జవాబివ్వడం నిజంగా అద్భుతంగా అనిపించింది.

ఒకరు విసిరేసిన క్రిస్మస్ గ్రీటింగ్ పేపర్ రాకెటును ఎక్కడో ఉన్న ఇంకొకరు అందుకోవడం సరదాగా అన్పించింది. ట్రాక్ పెట్టుకొని పాడిన పాటలు ఎంతో బాగా వచ్చాయి. వాళ్ళ ఇంట్లో నుంచి మాట్లాడిన 'స్పీకర్ అక్క' దేవుడు తనకిచ్చిన టాలెంట్స్‌తో హిందీ, తెలుగు, ఇంగ్లీషులో

మాట్లాడుతూ పార్టిస్పెంట్స్ లిస్ట్ చూస్తూ తనకు బాగా పరిచయం ఉన్నట్టు చెల్లి లతా! చెల్లి రమ్య! అంటూ అందరినీ పలకరిస్తూ దేవుని వాక్యం ఎంతో చక్కగా పంచుకున్నారు. అటెండ్ అయిన వారందరూ ఎక్కడ విసుక్కోకుండా, మాటిమాటికి లీవ్ అవ్వకుండా విన్నారు. 'ల్యాంబ్ టు లయన్' స్టోరీని అక్క బాగా ప్రెజెంట్ చేశారు. ఈ 'లార్డ్స్ లాంబ్' (దేవుని గొఱ్ఱె పిల్ల) గురించి ముందే విన్నారు కాబట్టి 'లయన్' గురించి అర్థం చేసుకున్నారు. అప్పుడే అయిపోయిందా క్రిస్మస్ ప్రోగ్రాం అనిపించింది అందరికీ. ఇంకా దేవుని గురించి తెలుసుకోవాలన్నా, ఏమైనా డౌట్స్ ఉన్నా మిమ్మల్ని ఇన్వైట్ చేసిన మీ క్లాస్ మేట్స్‌కి మీ ఫోన్ నెంబర్స్ ఇవ్వమని అనౌన్స్ చేశారు. దాదాపు చాలామంది రెస్పాండ్ అయ్యారు.

మరుసటి దినం మళ్లీ 6 గంటలకు మా సమావేశం. అక్క వాళ్ళతో కలిసి మేమందరం దేవుని స్తుతించాం. చాలామంది స్టూడెంట్స్ మంచి ప్రోగ్రాంకు ఇన్వైట్ చేసినందుకు థ్యాంక్స్ చెప్పారు. చాలా ఆనందంగా ఉన్న. లాస్ట్ ఇయర్ క్రిస్మస్ లాగానే ఫోన్ రింగ్ అయింది "లోకాలనేలే రక్షకుడు జన్మించె ఈనాడే" అంటూ. మళ్లీ మాన్యనే.

చాలా బాగా జరిగిందే ప్రోగ్రాం. నువ్వేమంటావ్? కొరియోగ్రఫీ, స్కిట్స్, గేమ్స్ చాలా బాగున్నాయి. అన్నిటికంటే అక్క స్పీచ్ చాలా బాగా ఆకట్టుకుంది. చాలామంది క్లాస్ మేట్స్ నాకు కాల్ చేసి థ్యాంక్స్ చెప్పారే. నీకు చెప్పారా? లేదా? మొత్తానికి చాలా బాగుంది కదా! మాట్లాడవే అర్పణ అంది. నువ్వు నాకు చాన్స్ ఇస్తేనే కదా మాట్లాడడానికి అన్నాను హాయిగా నవ్వుతూ.

**– శ్యామలా కృపారావు,** ఎ.జి. జోన్.

# నవంబర్'20 పజిల్ జవాబులు

## దానియేలు (4-8 అధ్యాయాలు)

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 9 మా | | | | | | |
| | | | | దీ | 10 సిం | | | | | |
| | | | 8 ఊ | యు | హ | | 12 భూ | | | |
| 2 అ | గ్ని | జ్వా | ల | లు | ము | ర | త | ర | 1 త | |
| డ | | | యి | పా | త్వ | ము | ల | కా | త్య | 6 అం |
| వి | | | | ర | భు | ది | మం | య్యి | 7 వె | |
| జం | | | | సీ | 11 ప్ర | | త | | | |
| తు | 3 పా | ర | సీ | కు | డ | గు | కో | రె | షు | |
| వు | | | | లు | యే | ని | 4 దా | | వే | |
| లు | ష్యు | తి | జ్యో | లు | యు | ల్దీ | 5 క | | ర్యా | |
| | | | | | | | | | 13 ద | |

**విజేతలు:** 1. **ఆర్.వినయ్,** కామారెడ్డి 2. **రాణి జగదీష్,** మిర్యాలగూడ

# మౌళిక విలువలు

సంస్థాగతం



"యెహోవా, నీ గుడారములో అతిథిగా ఉండదగిన వాడెవడు? నీ పరిశుద్ధ పర్వతము మీద నివసింపదగిన వాడెవడు?" (కీర్తన 15:1)

**రాజైన దావీదు విలువలతో కూడిన ప్రవర్తనను ప్రదర్శించుచున్నాడు. జీవితంలో విలువలు కలిగినప్పుడే ఆ జీవితం అర్థవంతంగా ఉంటుంది.**

**2వ వచనంలో – తన హృదయంలో నిజాయితీకి విలువ ఇచ్చిప్పుడు తన నోరు సత్యం మాట్లాడును.**

**3వ వచనంలో – తన జీవితంలో దయకు విలువ ఇచ్చినప్పుడు తన పొరుగు వానికి కీడు చేయడు.**

**4వ వచనంలో – తన ఆలోచనలో నిజాయితీకి విలువ ఇచ్చినప్పుడు తనకు నష్టం కలిగినను మాట తప్పడు.**

**5వ వచనంలో – తన ప్రవర్తనలో న్యాయమునకు విలువ ఇచ్చినప్పుడు నిరపరాధిని చెరుపుటకై లంచం పుచ్చుకొనడు.**

**విలువల చేత నడిపించబడిన వ్యక్తులు దేవునికి బహు ప్రియులుగా ఉంటారు. అట్టివారు ఎన్నడును కదల్చబడరు (5వ).**

విలువలు వ్యక్తులకే కాదు సంస్థలకు కూడా ప్రాముఖ్యమే. చాల సంస్థలు ఆరంభంలో ఉజ్జీవంగా ఉన్నప్పటికీ కాలక్రమేణ అవి కేవలం స్మారకాలుగా మిగిలిపోడానికి కారణం ఆ సంస్థలకు విలువలు లేకపోవటం లేదా విలువలకు ప్రాధాన్యత ఇవ్వకపోవటం. (A movement shall soon turn into a monument if proper care is not taken on core values).

దేవుడు మన పితరులకు యిచ్చిన దర్శనాన్ని బట్టి యు.ఇ.యస్.ఐ ఒక ఉద్యమంగా కొనసాగడానికి వాక్యం ఆధారంగా కొన్ని మౌళిక విలువలను కలిగి ఉన్నాం. ఈ మౌళిక విలువలు మన యు.ఇ.యస్.ఐ కు పునాదులవంటివి. ఇవి కలకాలం మార్గదర్శక సూత్రాలు. (They are timeless guiding principles). వీటిపైన మన పరిచర్య నిలబడుచున్నది.

**విద్యార్థి పరిచర్యకు, మౌళిక విలువలకు గల సంబంధం**


1. విలువలు మారిపోతున్న సమాజంలో మనం జీవిస్తున్నాం. కళాశాల ప్రాంగణాలు ప్రతి ఏటా మారిపోతున్నాయి.
2. ప్రాచుర్యం కలిగిన మరియు తాత్కాలికమైన డిమాండ్ల వైపు మళ్ళించబడడం చాల సులువు. చాలమందికి తాత్కాలిక సంతృప్తే ముఖ్యం. ఈ పరిస్థితులలో సత్యమైనవి, నిలిచి ఉండే వాక్యానుసార విలువలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
3. వేగంగా దూసుకుపోతున్న ఈ ఆధునిక యుగంలో, బిజీగా ఎవరి ప్రపంచంలో వారు నిమగ్నమైన ఈ తరంలో వ్యక్తిగత శ్రద్ధ ఎంతైనా ప్రాముఖ్యం.

4. ఈ నాటి జీవన విధానం వివాహ జీవితంపై వేస్తున్న ఏనలేని ఒత్తిడి, తద్వారా ఉత్పన్నమవుతున్న వివాదాలు, దేవునితో, కుటుంబంలో సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయి. కాబట్టి విలువలతో కూడిన క్రైస్తవ కుటుంబాలు సమాజంలో కావాలి.

మౌళిక విలువలు విద్యార్థులను సరియైన మార్గంలో నడిపిస్తాయి. విలువలతో నడిచే నాయకులను విద్యార్థులు గమనిస్తారు.




యు.ఇ.యస్.ఐ కు గతంలో ఉన్న మౌళిక విలువలను 8 మౌళిక విలువలగా క్రోడీకరించారు.



## 1.దేవుని వాక్యము యొక్క కేంద్రీకరణ (Centrality of the word of God)

యు.ఇ.యస్.ఐ కు దేవుని వాక్యం ఒక నిబద్ధత (Touchstone). మన జీవితానికి, మన ప్రవర్తనకు, మన నిర్ణయాలకు, మన ఆలోచనలకు, మన పరిచర్యకు దేవుని వాక్యమే ఒక ప్రమాణం. మన కళాశాలలో, మన ఆఫీసులలో, మన మార్కెట్ స్థలాలలో, మన సమాజంలో, మన సంఘాలలో మనల్ని శాసించేది దేవుని వాక్యమై ఉండాలి. ఎందుకనగా దేవుడు తన వాక్యంలో తనకు తాను ప్రత్యక్ష పరచుకొన్నాడు. మనం బైబిలు చదువునప్పుడెల్ల దాని గ్రంథకర్త మనతో సంభాషిస్తాడు. ఎంత ఆధికృత. బైబిలు పవిత్రమైనది. అపవిత్రత గురించి బైబిలు వ్రాసింది గాని, దానిని సమర్థించలేదు. బైబిలు దైవావేశం వలన కలిగినది. మానవులైన గ్రంథకర్తలు వారి శైలి, వ్యక్తిత్వం, నేపథ్యమును ప్రక్కన పెట్టలేదు గాని, వాటిని మించి పరిశుద్ధాత్మ దేవుడే ప్రథమ గ్రంథకర్తగా లేఖనములు వ్రాయబడినవి.

బైబిలు దోషరహితమైనది (Inerrant). పాపం గురించి ఉన్నది ఉన్నట్టుగా బైబిలులో వ్రాయబడింది గాని బైబిలు మాత్రం దోషరహితమైనది.

రెవ. జాన్ స్టాట్ గారి లాంటి గొప్ప దైవజనులు IFES లాంటి ఉద్యమాలకు (UESI కూడా) ప్రోత్సాహమివ్వడానికి కారణం ఈ ఉద్యమాలకు వాక్యం కేంద్రీకరణగా ఉండటమే.

### మౌళిక విలువలను ఈవిధంగా ఆచరించాలి

- అర్థవంతమైన మౌన ధ్యాన సమయం (QT)
- వ్యక్తిగత బైబిలు అధ్యయనం (PBS)
- సామూహిక బైబిలు అధ్యయనం (GBS)
- లోతైన అధ్యయనం, తద్వారా సరియైన బోధను అర్థం చేసుకొని, తప్పుడు బోధలనుండి కాపాడబడడం.

**దేవునితో సంబంధం:** క్రమమైన పద్ధతిలో దేవుని వాక్యం చదవడం, దానికి లోబడడం, ప్రార్థనలో దేవునితో మాట్లాడడం ద్వారా మన సహవాసం దేవునితో బలపడును. దేవునితో మన సహవాసం సరిగా ఉన్నప్పుడు తోటి వ్యక్తులతో కూడా మన సంబంధం నాణ్యతతో ఉంటుంది.

## 2. సహవాసం (Fellowship)



యు.ఇ.యస్.ఐ లో సహవాసానికి పెద్ద పీట వేయబడింది. విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు, స్టాఫ్ మధ్య ఉన్న సహవాసం ప్రభువులో ఉన్న ఐక్యత, ప్రేమ, క్షమాపణను ప్రతిబింబిస్తుంది. ఇ.యు, ఇ.జి.యఫ్ లలో పని (Task) ప్రాముఖ్యమే గాని పనిని చేసే నేపథ్యంలో సహవాసాన్ని తాకట్టు పెట్టకూడదు. ఏ సహవాసంలో పట్టింపు (Caring), పంచుకోడం (Sharing) ఒకరినొకరు సహించుకోవడం (Bearing), క్షమించుకోవడం (Forgiving) ధారాళంగా ఉంటాయో ఆ సహవాసం బలంగా ఉంటుంది.

## 3. వ్యక్తిగత శ్రద్ధ (Personal Care)

యు.ఇ.యస్.ఐ లో మరొక ఆణి ముత్యం వ్యక్తిగత శ్రద్ధ. యు.ఇ.యస్.ఐ లో చాలామంది, వారు ప్రస్తుత స్థితిలో ఉండటానికి వారు విద్యార్థి దశలో ఉన్నప్పుడు వారి సీనియర్లు వారిపై చూపిన శ్రద్ధ, వారిపై పెట్టిన సమయమనే పెట్టుబడే కారణమని సాక్ష్యమిస్తున్నారు. వ్యక్తులు చాల ప్రాముఖ్యం. ప్రతి వ్యక్తిలో కూడా చాల సామర్థ్యం (Potential) దాగి ఉంటుంది. వ్యక్తుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపడం ద్వారా వారిని క్రీస్తు



శిష్యులనుగా తయారుచేసి, దేవుని రాజ్య వ్యాప్తిలో గొప్ప పనిముట్లుగా మార్చగలం.

### వ్యక్తిగత శ్రద్ధ ఎలా చూపవచ్చు?

1. విద్యార్థుల హాస్టల్స్, రూమ్స్ దర్శించడం
2. గ్రాడ్యుయేట్స్ వారి కుటుంబాలను తెరవడం
3. విద్యార్థుల అక్కరలు తెలిసికొని, వారి కొరకు, వారితో ప్రార్థన చేయడం
4. వారి ఆత్మీయ జీవితంలోని పతనాలను గుర్తించి సరిచేయడం
5. వారి మానసిక పోరాటాలలో సహాయపడటం
6. వారి ఆర్థిక అక్కరలలో చేయూత నివ్వడం
7. వారి భవిష్యత్తు, ఉద్యోగం సేవ, వివాహాలలో నడిపించడం

## 4. విద్యార్థి చొరవ (Student Initiative)

యు.ఇ.యస్.ఐ పరిచర్య విద్యార్థుల కొరకు, విద్యార్థుల చేత, విద్యార్థులు ద్వారా జరుగుచున్న పరిచర్య. గ్రాడ్యుయేట్లు, స్టాఫ్ కేవలం కోచ్‌లుగా వెనక ఉండి ప్రోత్సహిస్తారు గాని కాలేజీ ప్రాంగణంలో ముందుండి పరిచర్య నడిపించాల్సింది విద్యార్థులే.



### విద్యార్థి చొరవ ఎందుకు?

1. దేవుడు విద్యార్థులలో చాల సామర్థ్యం, కృపావరాలు, శక్తి ఉంచాడు
2. కాలేజీ ప్రాంగణాలలో ఉండే వేదాంతాలు, జరుగుచున్న మార్పులు, సమస్యలు, సవాళ్లు, వారికే బాగా తెలుసు
3. విద్యార్థులు స్థలాలకు, సమయాలకు త్వరగా సమన్వయపరచుకొని తోటి విద్యార్థులతో సంబంధం ఏర్పరుచుకోగలరు
4. తద్వారా విద్యార్థులు తోటి విద్యార్థులతో 'ఫ్రెండ్‌షిప్ ఇవాంజలిజమ్' ను చేయగలరు. ఇది ఇప్పటి పరిస్థితులలో చాల సమర్థవంతమైన సౌవార్తీకరణ విధానం
5. కాలేజీ ప్రాంగణంలోనికి, హాస్టల్‌లోనికి గాని విద్యార్థికి ఉన్న ప్రవేశం గ్రాడ్యుయేట్లకు గాని, స్టాఫ్‌కు గాని ఉండదు


### ఇ.యులలో విద్యార్థి చొరవను ఎలా ప్రోత్సహించాలి?

1. విద్యార్థులు వ్యక్తిగత సువార్త, బైబిలు స్టడీస్ తీసుకొనేలా ప్రోత్సహించాలి
2. కమిటీలలో వారికి భాద్యతలు యిచ్చి, నిర్ణయాలు తీసుకొనేలా ప్రోత్సహించాలి
3. మీటింగులు నడిపించేలా, సంగీతం, పాటలు మొదలగు వారి తలాంతులను ప్రదర్శించేలా ప్రోత్సహించాలి
4. క్రొత్త బైబిలు స్టడీ సెల్స్ ప్రారంభించేలా ప్రోత్సహించాలి
5. గ్రాడ్యుయేట్లు, స్టాఫ్, స్పీకర్స్‌తో ఎలా ఇంటరాక్ట్ అవ్వాలో తెలియజేయాలి
6. విద్యార్థులు వారి సమస్యలను వ్యక్తపరిచేలా ప్రోత్సహించాలి

పై విషయాలలో ప్రోత్సహించేటపుడు, విద్యార్థులు పరిపూర్ణులు కారని గమనించాలి. కొన్ని పొరపాట్లు జరగవచ్చు, అయినా ప్రోత్సహించాలి. విద్యార్థులు వారి లోపాలను (shortcomings) అధిగమించేలా గ్రాడ్యుయేట్లు ప్రేమతో వారిని సరిచేస్తూ ప్రోత్సహించాలే గాని వారి పాత్రను పోషించకూడదు.

## 5. విశ్వాసం మరియు ప్రార్థనా జీవితం (Life of Faith and Prayer)

యు.ఇ.యస్.ఐ ప్రార్థనతో ప్రారంభమైన ఉద్యమం. విశ్వాసంతో దేవుని వైపు చూస్తూ కేవలం ఆర్థిక అక్కరలు కొరకు మాత్రమే కాదు గాని, ప్రతి అక్కరకు దేవునిపై ఆధారపడడమనేది మన ఉద్యమంలో నేర్పబడుచున్నది. విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు, స్టాఫ్ వారి రోజువారీ జీవితంలో, వారి పోరాటాలలో, వారి సవాళ్ళలో, విశ్వాసంతో దేవుని వైపు చూడడం సాధన చేయాలి. మన రహస్య ప్రార్థనా జీవితం, ప్రభువుతో మన సహవాసం, మనం ప్రతి విషయంలో దేవునిపై ఆధారపడేలా చేస్తుంది.




### ఏ విషయాల్లో విశ్వాసం, ప్రార్థన కలిగి జీవించాలి:

1. దేవుడు సంపూర్ణ సేవకు పిలుస్తున్నపుడు, గ్రాడ్యుయేట్లు తమ ఉద్యోగాన్ని వదలి విశ్వాసంతో దేవుని కొరకు ఒక అడుగు వేయగలగడంలో
2. క్రీస్తు శిష్యులుగా మనం డబ్బు ఖర్చు పెట్టే విధానం
3. మెటీరియలిజం మన హృదయంలో, మన కుటుంబంలో చొరబడకుండా జాగ్రత్తపడడంలో
4. సామాన్య జీవన శైలిని అలవాటు పరచుకోవడం
5. దేవుని పనికి త్యాగపూరితంగా ధారాళంగా యివ్వడంలో
6. తృప్తి కలిగిన జీవితం జీవించడంలో

## 6.నైతిక పవిత్రత మరియు ఆర్థికపరమైన యథార్థత (Moral Purity and Financial Integrity)


యు.ఇ.యస్.ఐ కుటుంబంగా ప్రతి ఒక్కరు సంబంధాలలో మరియు బాధ్యతలలో నైతిక పవిత్రత కలిగి యుండాలి. యు.ఇ.యస్.ఐ అంటే వ్యక్తులు. వ్యక్తి సాక్ష్యం మీద మచ్చపడితే దాని ప్రభావం యు.ఇ.యస్.ఐ సంస్థ పై పడే అవకాశం ఉంది. అంతకు మించి దేవుని నామమునకు అవమానం కలుగుతుంది. కాబట్టి ప్రతి విద్యార్థి, గ్రాడ్యుయేట్, స్టాఫ్ వారి నైతిక పవిత్రత విషయంలో అత్యంత ప్రాముఖ్యత యివ్వవలెను.



### ఏ విషయంలో:

1. వివాహంలో భార్య భర్తల మధ్య నమ్మకత్వం అవసరం. వివాహానికి ముందు వివాహేతర సంబంధాలు వాక్యానికి విరుద్ధం. శారీరక పాపమే పాపం కాదు గాని మానసికంగా తలంచిన అది పాపమే అవుతుంది అని యేసు క్రీస్తు మత్తయి 5:27లో చెప్పారు.
2. కళాశాలల్లో, ఉద్యోగ స్థలాల్లో, పని చేసే స్థలాల్లో యూథార్థంగా ఉండాలి. మన మాటల కంటే మన జీవితం చాల గట్టిగా మాట్లాడుతుంది.
3. ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్ ఫైల్ చేయడంలో, ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో, కాపీ రైట్స్‌ను గౌరవించడంలో యథార్థంగా ఉండాలి.
4. ఉద్యోగ స్థలాల్లో సమయ పాలన, స్టేషనరీ, టెలిఫోన్, ఇంటర్నెట్ ఉపయోగించే విధానంలో యథార్థంగా ఉండాలి
5. ఇ.యు/ఇ.జి.యఫ్‌కు మన కాంట్రిబ్యూషన్ క్రమపద్ధతిలో యివ్వడం, పెరిగే అవసరాలకు తగ్గట్టుగా మన గివింగ్‌ను పెంచడం
6. ఇ.యు/ఇ.జి.యఫ్ డబ్బు ఖర్చు పెట్టేటపుడు యదార్థత, రశీదులు వ్రాయడం, అకౌంట్స్ రిజిస్టర్‌లో జాగ్రత్తగా నమోదు చేయడం, డబ్బు విషయంలో పారదర్శకంగా ఉండటం

## 7.భాగస్వామ్య నాయకత్వం (Shared leadership)



భాగస్వామ్య నాయకత్వం (Shared Leadership) మరియు సేవక నాయకత్వం (Servant Leadership) అనునవి యు.ఇ.యస్.ఐ లో విశిష్టమైనవి. నాయకత్వం అంటే బాసిజం చేయడం కాదు. సేవక నాయకత్వం అంటే 'సేవించడం' ద్వారా ప్రభావితం చేయడం. ఇది సేవించడంలో గల సంబంధం. ఈ సంబంధంలో నాయకులు ప్రజల క్షేమం, వారి అభివృద్ధి కొరకు వారి సమయాన్ని, సామర్థ్యాన్ని పెట్టుబడి పెట్టడం. సేవక నాయకత్వం అధికారం నుండి పనిచేయదు కానీ సేవించడం నుండి మాత్రమే పనిచేస్తుంది. సేవక నాయకులకు ఇతరులను ప్రభావితం చేయుటకు పదవులు, హెూదాలు అవసరం లేదు. మన పితరులు ఆలాంటి మాదిరిని చూపించారు.



యు.ఇ.యస్.ఐ లో సంవత్సరాలుగా ఒకరే నాయకత్వం లో వుండరు. "నేను లేకపోతే నడవదు" అనే పరిస్థితి కూడా యు.ఇ.యస్.ఐ లో ఉండదు.

### ఈ నాయకత్వం ఎలా చూపించాలి?

1. నాయకులు సేవించడం కోసం పాటుపడాలి
2. నాయకులు వారి బాధ్యత దేవుడు ఇచ్చిందని గుర్తించి, శ్రద్ధతో సేవించాలి. ప్రార్థనలో, వాక్య ధ్యానంలో ఆధారపడే వ్యక్తిగా ఉండాలి
3. పరిచర్యలో ఏ బాధ్యత ఇచ్చిన, దాన్ని నమ్మకంగా నిర్వర్తిస్తూ తదుపరి వ్యక్తి (Successor) కోసం ప్రార్థించి సిద్ధం చేయాలి.

4. కాల పరిమితి ముగియగానే, ఆ బాధ్యతను తదుపరి వ్యక్తి (Successor) కి అప్పగించి హుందాగా బాధ్యత నుండి నిష్క్రమించాలి

5. బాధ్యత ముగిసిన తర్వాత సహితం, పరిచర్యలో చురుకుగా పాల్గొనాలి

## 8. సామాజిక బాధ్యత (Responsibility to Society)

మన దేశంలో బాధ్యత గల పౌరులుగా ఉండుటకు మనం పిలువబడ్డామని యు.ఇ.యస్.ఐ నమ్ముచున్నది. యు.ఇ.యస్.ఐ లోని మూడవ ఉద్దేశం దీనిని సూచిస్తుంది. సువార్త యొక్క ప్రభావం మనం ఉన్న అన్ని స్థలాలకు చొచ్చుకుపోవాలి. మన కళాశాలలు, ప్రాంగణాలు, పని చేసే ఆఫీసులు, మన గృహాలు, మనం వెళ్తున్న సంఘాలు, మనం నివసిస్తున్న ప్రదేశాలు, సమాజమంతటికి సువార్త ప్రభావం వ్యాపించాలి.

దేవుని ప్రజలు లోకంలో కలసిపోకుండా లోకంలో జీవించాలి (be in the world but not of the world). "మీరు లోకమునకు ఉప్పయి యున్నారు" అని బైబిలు చెబుతుంది. న్యాయం గురించిన పట్టింపు దేవుని స్వభావంలో మిళితమై ఉన్నది. కాబట్టి మనం న్యాయం కోసం నిలబడే వ్యక్తులుగా ఉండాలి. అదే సమయంలో మనం సమాజంలో శాంతి, సమాధానం నెలకొల్పడానికి పిలువబడ్డాం. దేశంలోని చట్టాలకు విధేయత చూపడం మన బాధ్యత. లంచగొండితనం, అక్రమ పద్ధతులకు వ్యతిరేకంగా మన స్వరం ఎత్తాలి.

యు.ఇ.యస్.ఐ సభ్యులుగా ఇతరుల కష్టాలు, దుఃఖాలలో పాలుపంపులు తీసుకొనేవారిగా, జాలిగల మనస్సు కలిగి ఉండాలని పిలువబడ్డాం. ఆత్మీయ అక్కరులు మాత్రమే కాక – స్వస్థపరచడానికి, కట్టడానికి, ఆదరించడానికి, యివ్వడానికి మనం పిలువబడ్డాం. తుఫానులు, కరువు లాంటి దేశీయ విపత్తులు సంభవించినప్పుడు మన వంతు సహాయం చేయడం మరువకూడదు.

మన విశ్వాసం కేవలం వ్యక్తిగతమైనది మాత్రమే కాదు. మన చుట్టూ వుండే సాంఘిక, సామాజిక పరిస్థితులలో మనం పాలుపంపులు పొందేలా మన విశ్వాసం ఎదుగుతూ ఉండాలి.

## ముగింపు

మనం ఈ మౌళిక విలువలను ఎలా అర్థం చేసుకొని వాటిని ఆచరిస్తామో అనే దాని పైన యు.ఇ.యస్.ఐ ఉద్యమం యొక్క భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఈ సత్యాలు లేదా సూత్రాలు కాలంతో మారవు. మనం ఈ మౌళిక విలువలను ఎప్పటికీ అధిగమించలేం (We can never outgrow these core values). మనం ఈ మౌళిక విలువలలో ఏ మాత్రం ప్రక్క దారి పట్టిన మన పరిచర్య మూల దర్శనం నుండి మళ్ళించబడుతుంది. ఈ మౌళిక విలువలను పాటించడం కోసం మనం దేవునితో మరియు తోటి యు.ఇ.యస్.ఐ కుటుంబ సభ్యులతో ఒక ఒడంబడిక చేసుకుంటే, యు.ఇ.యస్.ఐ ఒక ఉద్యమంగా దేవుడు భవిష్యత్తులోనికి నడిపిస్తాడు. అట్టి కృపను దేవుడు మనకు దయచేయును గాక !!



– పి. స్టాన్లీ జోన్స్,
మంచిర్యాల





# డిసెంబర్ 2020 ప్రార్థనాంశాలు

**నార్త్ తెలంగాణ**

**రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్**
**డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:**
**ఆదిలాబాద్ – సహో.లూథర్ కింగ్**
**కరీంనగర్ – సహో.డి.రాము**
**స్టాఫ్:**
**కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి.స్నేహ లత**
**స్టాఫ్ కో–ఆర్డినేటర్ : ఆదిలాబాద్ – సహో. సి.రఘుపతి**

**కరీంనగర్:** బ్రదర్ అరవింద స్వామికి చీకటి శక్తుల నుండి విడుదల, బ్రదర్ శివ కుమార్, సిస్టర్ శోభల ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ సెమిస్టర్ ఎగ్జామ్స్, సిస్టర్ స్వాతి సుఖ ప్రసవం, అందరి ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి

**జెఎన్‌టియు, కొండగట్టు:** జరిగిన గాస్పల్ ఈవెనింగ్, ఫాలోఅప్, స్టేట్, నేషన్‌కు క్రమంగా ఇస్తున్న కాంట్రిబ్యూషన్ బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ సెమిస్టర్ ఎగ్జామ్స్, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ ఫ్యూచర్, బ్రదర్ ప్రశాంత్ గృహ నిర్మాణం, పరిచర్య బలపడునట్లు ప్రార్థించండి

**గోదావరిఖని:** పరిచర్యలో నడిపింపు, స్థానిక సంఘాల ద్వారా లభించిన నూతన కాంటాక్ట్స్, క్రమంగా జరుగుచున్న బిబియస్ మరియు ఇజియఫ్, జరుగుచున్న ప్రాత:కాల ప్రార్థనలను బట్టి స్తుతించండి

జరగనున్న ఇ–క్యాంప్, ఇబియస్‌లు స్టార్ట్ అగునట్లు, ప్రదీప్ ఎంబిఎ మరియు జాబ్, గ్రాడ్యుయేట్స్ మరియు స్టూడెంట్స్‌కు పరిచర్య దర్శనం కొరకు, గ్రాడ్యుయేట్స్ చిల్డ్రన్ వివాహాలు, ఎన్‌టిపిసి బ్రదర్ జోసఫ్ తల్లిగారి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

**హుజురాబాద్, జమ్మికుంట:** నూతన ఇజియఫ్ కమిటీ, అందరి కుటుంబాలకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి

ఓపెన్ హోమ్ కొరకు, సిస్టర్ జ్యోతి ట్రాన్స్‌ఫర్, అందరూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, అందరి ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి

**ఆదిలాబాద్:** బ్రదర్ ప్రశాంత్ యొక్క సోదరి వివాహం కొరకు ప్రార్థించండి

**మంచిర్యాల:** ఇసికి అటెండ్ అయిన 15 గర్ల్స్, 5 బాయ్స్, అంగీకరించిన 7 గర్ల్స్, 3 బాయ్స్, సిస్టర్ సంధ్యకు హెచ్‌సియులో అడ్మిషన్, గర్ల్ స్టూడెంట్స్‌కు జరిగిన మొదటి ఫాలోఅప్‌ను బట్టి స్తుతించండి

నీట్ కౌన్సిలింగ్‌కు అటెండ్ అవుతున్న స్టూడెంట్స్ కొరకు, బాయ్స్ ఫాలోఅప్, బిలీవింగ్ స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, ఇతర విశ్వాసం నుండి వచ్చిన విద్యార్థులు దేవునిలో ఎదుగునట్లు, కొందరి స్టూడెంట్స్ యొక్క పేరెంట్స్ లిక్కర్ మరియు విచ్‌క్రాఫ్ట్ నుండి విడుదల కొరకు ప్రార్థించండి

**కాటారం:** క్రమంగా జరుగుచున్న ప్రాత:కాల ప్రార్థనలు, ఇజియఫ్, బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి

**తూర్పు తెలంగాణ**

రీజనల్ కో-ఆర్డినేటర్: సహొ.వేణు
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: ఖమ్మం - సహొ.దయాకర్
వరంగల్ - సహొ.యం.అనీల్
స్టాఫ్:
వరంగల్ - సహొ.రాజేష్ దాసరి & సహొదరి.జ్యోతి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: సహొ.ఎల్.శ్రీధర్

**వరంగల్:** సిస్టర్ లలిత, బ్రదర్ శ్యామ్ కోలాటిలకు కోవిడ్ టెస్ట్ నెగిటివ్ వచ్చినందుకు, నవంబర్ 7న బాయ్స్ మరియు గర్ల్స్‌కు జరిగిన గాస్పల్ ఈవెనింగ్, నవంబర్ 14న జరిగిన ఫెలోషిప్ రిట్రీట్‌ను బట్టి స్తుతించండి

స్టాఫ్ బ్రదర్ రాజేష్ మరియు జ్యోతిల ఆత్మీయ ఎదుగుదల, పేరెంట్స్ హెల్త్, ఆర్థిక అవసరాలు, క్రిష్టాఫర్ రక్షణ కొరకు, సిస్టర్ మేరి అను తండ్రిగారి ఆరోగ్యం మరియు రక్షణ, గాస్పల్ ఈవెనింగ్ ఫాలోఅప్, పిజి స్టూడెంట్స్ ఎగ్జామ్స్, జనవరిలో జరుగనున్న ఇసి, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాల నిమిత్తం ప్రార్థించండి

**సిరిసిల్ల:** అందరి కాపుదల, ఆర్థిక మరియు ఆత్మీయ అవసరాలలో సహకారాన్ని బట్టి దేవుని స్తుతించండి

బిబియస్ సెల్స్ క్రమంగా జరుగునట్లు, ఇయర్ ప్లాన్ ఇంప్లిమెంట్ చేయుటకు, యంపిసి సెల్స్ కొరకు ప్రార్థించండి

**వేములవాడ:** స్థానికంగా ప్రారంభించిన ప్రేయర్ సెల్‌ను బట్టి స్తుతించండి

నూతన కాంటాక్ట్స్ కొరకు, పరిచర్య స్టార్ట్ అగునట్లు, సిస్టర్ లలిత జాబ్ మరియు హెల్త్ నిమిత్తం ప్రార్థించండి

**పాల్వంచ:** క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి

ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ మెర్సీ, సుకన్యల వివాహం, ఔట్‌గోయింగ్ స్టూడెంట్స్ భవిష్యత్తు, గాస్పల్ ఈవెనింగ్స్ నిమిత్తం ప్రార్థించండి

**ఉత్తర తెలంగాణ**

రీజనల్ కో-ఆర్డినేటర్: సహొ. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహొ. జి. మహారాజ్
మెదక్ - సహొ. పి. నరేందర్
స్టాఫ్:
ఆర్మూర్-సహొ.కె.రవికుమార్ & సహొదరి.అరుణ కుమారి
సంగారెడ్డి - సహొ.సి.హెచ్.ప్రభాకర్ & సహొదరి.సుష్మ
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: సిద్ధిపేట-సహొ.సి.సిహెచ్.నాగరాజ్

**కామారెడ్డి:** దేవుని కాపుదల, నూతన కమిటీ, బ్రదర్ బెంజమిన్ మరియు అతని తల్లిదండ్రులకు కోవిడ్ నుండి స్వస్థత, క్రమంగా జరుగుచున్న బిబియస్‌లను బట్టి స్తుతించండి

ఇబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, ఇ-క్యాంప్ నిర్వహించుట కొరకు, సిస్టర్ సౌందర్య త్వరగా కోలుకొనునట్లు, స్టూడెంట్స్ స్టడీస్, ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ నిమిత్తం ప్రార్థించండి

**సంగారెడ్డి:** టిఎస్‌పిఎస్సిలో సిస్టర్ పార్వతికి వచ్చిన మంచి రిజల్ట్, ఐఐటి హైదరాబాద్‌లో స్టార్ట్ అయిన బైబిల్ స్టడీస్, బ్రదర్ అంబదాస్‌కు గురుకులలో వచ్చిన జాబ్ మరియు బ్రదర్ కుమార్ ఎంగేజ్‌మెంట్‌ను బట్టి స్తుతించండి

**జగిత్యాల:** క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, బిబియస్‌లను బట్టి స్తుతించండి

సిస్టర్ సాహస తండ్రిగారి ఆరోగ్యం, బ్రదర్ పవన్ ఆరోగ్యం, బ్రదర్ అరుణ్ మరియు అతని తండ్రిగారి ఆరోగ్యం, బ్రదర్ నవీన్ నెక్ పెయిన్, సిస్టర్ లూదియ ఆరోగ్యం, బ్రదర్ అగయ్య కుటుంబ రక్షణ, అవివాహిత మరియు నిరుద్యోగ గ్రాడ్యుయేట్ల కొరకు, వృద్ధాప్యంలో ఉన్న డాక్టర్ పీటర్ అంకుల్ డాక్టర్ జయ ప్రభావతిల ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

**పఠన్ చెర్వు:** బైబిల్ స్టడీస్‌కు లభించిన 18 నూతన కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి

బిబియస్, ఇబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ నిమిత్తం ప్రార్థించండి

**సిద్ధిపేట:** క్రమంగా జరుగుచున్న గర్ల్స్ ఇబియస్‌ను బట్టి స్తుతించండి

బాయ్స్ బైబిల్ స్టడీ, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్ల జాబ్స్ మరియు వివాహాలు, బ్రదర్ ఆనంద్ నీట్ కౌన్సిలింగ్ నిమిత్తం ప్రార్థించండి

**జహీరాబాద్:** క్రమంగా జరుగుతున్న ఇయు మరియు ఇజియఫ్, బ్రదర్ రాజేష్‌కు మహీంద్రాలో వచ్చిన జాబ్, బ్రదర్ సదానంద్ కుటుంబం కోవిడ్ నుండి స్వస్థపడినందుకు, సిస్టర్ రోజ సుఖప్రసవమును బట్టి స్తుతించండి

యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడిన బ్రదర్ రాజేష్ అంకుల్ కొరకు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చొరవ చూపించునట్లు ప్రార్థించండి

**ఐఐటి, హైదరాబాద్:** ప్రారంభించబడిన బైబిల్ స్టడీని బట్టి స్తుతించండి

బ్రదర్ కోటి, సిస్టర్ స్వర్ణ థీసిస్ కంప్లీట్, డిసి మీట్ కొరకు, అక్షిత, కారుణ్య, సుహారిక మరియు విజయ్‌ల ఆత్మీయ ఎదుగుదల, క్రమంగా క్వయిట్ టైం చేసికొనునట్లు, ఎఫెక్టివ్ మరియు మీనింగ్‌ఫుల్ బైబిల్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి

**సౌత్ తెలంగాణ**

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ - సహో. వెంకటస్వామి
స్టాఫ్:
నల్గొండ - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి.ఉషా
స్టాఫ్ కో-ఆర్డినేటర్: సూర్యపేట - సహో.సుధాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:-సహో. జి. దేవేందర్, గద్వాల్

**షాద్‌నగర్:** జరిగిన ఇ-క్యాంప్, అటెండ్ అయిన స్టూడెంట్స్ ఫాలోఅప్ కొరకు ప్రార్థించండి

**జడ్చర్ల:** క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, బిబియస్ కొరకై స్తుతించండి

ఇ-క్యాంప్‌కు అటెండ్ అయిన స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి

**సూర్యపేట:** ప్రేయర్ వాక్స్, క్రమంగా జరుగుచున్న గర్ల్స్ ఇబియస్‌ను బట్టి స్తుతించండి

ఇజియఫ్ క్రమంగా జరుగునట్లు, బాయ్స్ ఇబియస్, గర్ల్స్ ఇబియస్ కొరకు ప్రార్థించండి

**కోదాడ:** ఇబియస్, యంపిసిలలో చురుకుగా పాల్గొనుచున్న గ్రాడ్యుయేట్లు, జరిగిన ఇ-క్యాంప్‌ను బట్టి స్తుతించండి

సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహాలు, జాబ్ సెటిల్మెంట్, అప్ కమింగ్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్, సిస్టర్ త్రివేణి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి

**సెంట్రల్ తెలంగాణ**

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: హైదరాబాద్ - సహో. వై. సత్యవేలు
రంగారెడ్డి - సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్:
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి.నీతూ మస్సీ
రంగారెడ్డి-సహో.ఎ.అప్పారావ్ & సహోదరి.సుజానా వెస్టన్
కూకట్‌పల్లి - సహో.జి.సందీప్ & సహోదరి.సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: హైదరాబాద్ - సహో. రాజ్ కుమార్

**కొంపల్లి:** క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, ఇజియఫ్, నూతనంగా చేర్చబడిన బ్రదర్ అనిల్ కుమార్ కుటుంబమును బట్టి స్తుతించండి

ఎఫెక్టివ్ బైబిల్ స్టడీస్, యంపిసి సెల్స్, గ్రాడ్యుయేట్స్ అవైలబిలిటీ, హెల్త్, ఫ్యామిలీ, కోవిడ్ పాజిటివ్ వచ్చిన బ్రదర్ ఆది స్వస్థత కొరకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ రిజల్ట్, అవుట్ రీచ్ సెంటర్స్, జోన్‌లోని ప్రీమియర్ సంస్థలు నల్సార్ లా యూనివర్సిటీ మరియు బిట్స్ పిలాని నిమిత్తం, జాయ్ సెమిస్టర్ ఎగ్జామ్స్, హన్నా లాంగ్ టర్మ్ కోచింగ్, తల్లి గారిని కోల్పోయిన సిస్టర్ మాధవి కుటుంబ సభ్యుల ఆదరణ, దేవరయాంజల్‌లో జరుగుచున్న కంబైన్డ్ ఇబియస్ కొరకు ప్రార్థించండి

**సైనిక్‌పురి:** జరిగిన ఇసి మరియు డిటి క్యాంప్‌లు, ఇయు సండే, టెస్టిమోని రిట్రీట్, క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, బాయ్స్ మరియు గర్ల్స్‌కు స్టార్ట్ అయిన బిబియస్, బ్రదర్ కమల్‌కు వచ్చిన ఇంజనీరింగ్ సీట్‌ను బట్టి స్తుతించండి

యంపిసి సెల్స్, ఫెలోషిప్ రిట్రీట్, క్యాంప్స్‌కు అటెండ్ అయిన స్టూడెంట్స్ కొరకు, బ్రదర్ ఆనంద్, బ్రదర్ సాగర్, సిస్టర్ లిడియాల వివాహం కొరకు, బ్రదర్ గురువయ్య, బ్రదర్ వీరేష్‌ల జాబ్ సెటిల్మెంట్, స్టూడెంట్స్ అందరూ బైబిల్ స్టడీస్‌కు అటెండ్ అవుతూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి

**ఐడిపిఎల్:** కోవిడ్ నుండి స్వస్థత పొందిన బ్రదర్ బ్రహ్మయ్య కుటుంబం, జరిగిన 2 గాస్పల్ ప్రోగ్రామ్స్ మరియు ఫాలోఅప్‌ను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ ఎగ్జామ్స్, అప్‌కమింగ్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్, సిస్టర్ సౌజన్య మరియు సిస్టర్ పుణ్యల ఆరోగ్యం, అందరూ పరిచర్య దర్శనం కలిగి చురుకుగా పనిచేయునట్లు ప్రార్థించండి

**హయత్ నగర్:** కోవిడ్ నుండి కోలుకున్న బ్రదర్ గాబ్రియేల్‌ను బట్టి స్తుతించండి

గ్రాడ్యుయేట్స్ అందరి ఆత్మీయ ఎదుగుదల, కుటుంబాల కొరకు, బ్రదర్ రంగారావ్ స్టార్ట్ చేయనున్న నూతన బిజినెస్, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి

**సనత్ నగర్:** బ్రదర్ ప్రవీణ్ దంపతులకు దేవుడు అనుగ్రహించిన కుమారుని కొరకు, అక్టోబర్ 15న జరిగిన గాస్పల్ ఈవెనింగ్‌ను బట్టి స్తుతించండి

బ్రదర్ సాల్మన్ జాబ్, సింగిల్ గ్రాడ్యుయేట్లు విశాల్, రామకృష్ణ, సురేష్, సాల్మన్ మరియు గోపాల్ వివాహాల నిమిత్తం ప్రార్థించండి

**కూకట్‌పల్లి:** క్రమంగా, అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ కొరకు, కొందరి మెంబర్స్‌కి పే కట్స్ ఉన్నప్పటికీ రెగ్యులర్‌గా కాంట్రిబ్యూట్ చేయుటను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ క్రమంగా దేవునితో సహవాసం కలిగి ఉండునట్లు, బైబిల్ స్టడీస్‌కు అటెండ్ అగుటకు, మెంటరింగ్ సరైన విధానంలో జరుగుటకు, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి

**బిహెచ్ఇయల్:** క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, బ్రదర్ రత్నరాజు సిస్టర్ ప్రియాంక దంపతులకు దేవుడు అనుగ్రహించిన బాబు కొరకు, దేవుని మహిమార్థమై జరిగిన బ్రదర్ బ్రహ్మం సిస్టర్ అంజమ్మల వివాహాన్ని బట్టి స్తుతించండి

ఆన్‌లైన్ బాయ్స్ బైబిల్ స్టడీ, యంపిసి సెల్స్ సమర్థవంతంగా జరుగునట్లు, బ్రదర్ సాలుబాబు కుమార్తె హార్ట్ ఆపరేషన్ కొరకు, సిస్టర్ రూప, సిస్టర్ మెర్సీల సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి

**ఉప్పల్:** బ్రదర్ కాశి తండ్రి గారికి అమర్చిన హార్ట్ స్టంట్స్ విజయవంతం అయినందులకై స్తుతించండి

బ్రదర్ కాశి పిహెచ్‌డి, సోదరి వివాహం కొరకు, బ్రదర్ ప్రవీణ్ జాబ్, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ నిమిత్తం ప్రార్థించండి

**వికారాబాద్:** నతానియల్ ఆరోగ్య విషయంలో దేవుడు చూపిన కృపను బట్టి స్తుతించండి

క్రిస్మస్ ప్రోగ్రామ్, డెలిగేట్స్ కొరకు, బ్రదర్ నాగరాజు ఆరోగ్యం, ఆర్ఆర్‌బి పరీక్ష నిమిత్తం మరియు ఆర్థిక అవసరాల కొరకు, డిటి మరియు ఎల్‌టి క్యాంప్‌లు కండక్ట్ చేయుటలో దేవుని సహాయం నిమిత్తం ప్రార్థించండి

**హెచ్‌సియు:** జరిగిన పర్సనల్ ఇవాంజలిజమ్ వర్క్‌షాప్, హెచ్‌సియు మంత్లీ న్యూస్ లెటర్ 'ఇన్ విజన్' మొదటి సంచిక విడుదల అయినందుకై స్తుతించండి

పిహెచ్‌డి స్కాలర్స్ రీసర్చ్ వర్క్ కొరకు, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, 2020–2021 అకడమిక్ ఇయర్ గోల్స్ రీచ్ అగునట్లు, డిసెంబర్ 20న ప్లాన్ చేసిన క్రిస్మస్ ప్రోగ్రామ్, గాస్పల్ షేరింగ్ సిరీస్ నిమిత్తం ప్రార్థించండి

**విద్యానగర్:** బ్రదర్ అమర్ సిస్టర్ సిప్పోర దంపతులకు దేవుడు అనుగ్రహించిన కుమార్తెను బట్టి స్తుతించండి

బాయ్స్ గ్యాదరింగ్ క్రమంగా జరుగునట్లు, గర్ల్స్ ఇబియస్‌కు నూతన స్టూడెంట్స్ జాయిన్ అగునట్లు ప్రార్థించండి

**ఓయు:** బ్రదర్ దేవరాజు కుమారుడు బాబీకి ఇంజనీరింగ్‌లో వచ్చిన అడ్మిషన్ బట్టి స్తుతించండి

యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, నూతన కాంటాక్ట్స్ నిమిత్తం ప్రార్థించండి

## విజ్ఞప్తి

**ప్రతి నెల 15వ తారీఖు లోపల**
**ఇ.యు, ఇ.జి.యఫ్**
**స్తుతి మరియు ప్రార్థనాంశాలు**
**వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా**
**అలాగే రచనపై ఆసక్తి**
**కలిగిన వారు తమ**
**వ్యాసములు, కథలు, కవితలు**
**editorvv2018@gmail.com కు**
**పంపించగలరు**



# STANDING ON THE PROMISES

## "Revisiting the Marriage Vows"

"I..., take you..., to be my wife (or husband)… to have and to hold from this day forward, for better, for worse, for richer, for poorer, in sickness and in health, to love and to cherish till death us do part, according to God's holy law."

God heard your solemn vows and all the invitees were the witnesses on your wedding day.

There are five aspects demonstrated in these vows:

**1. Persons in the marriage**

God, Husband and wife. God is the primary witness in a Christian wedding.

**2. Circumstances in the marriage**

Better or worse situations, Rich or poor, and Health or sick conditions.

**3. Promises in the marriage**

To love and to cherish

**4. Duration of the marriage**

From the wedding day till the death

**5. Basis of the marriage**

According to God's holy Law

The whole idea of marriage is given to us by God. He designed it so that two people can be united in love and share the rest of their lives together. Building a great marriage and family requires some principles in action. By reading the Holy Scriptures, we are given a 'window' into the mind of the Father. What an incredible resource! God tells us in His Word how to live together in peace and harmony. Therefore, to get the best out of marriage, we need to follow the instructions of its Designer.

A wife is supposed to be a suitable helper. She complements and completes her husband. Women are not inferior to men. It is God's order for them to find security by their submission. But If a husband wants a wife to do something contrary to God's Word, she need not obey (Ephesians 5:22-24).

Husband is the head of the family. He is to think ahead on her behalf, to protect and lead the marriage for her good. He is to love his wife and sacrifice himself for her. Love is a gift from God and seen

supremely in Jesus Christ. Love that is not expressed in action is not a Christian love. Jesus came down and gave Himself for us. He now nourishes and cherishes the church (Ephesians 5:23-33).

The initial days of marriage go without much hassle. Later on, personality differences (not weaknesses) pop up and going gets difficult. A retired Professor, Augustina says “Marriage is a gift. Where we have failed, it’s all because of our weaknesses and our sinful nature. Where we have succeeded it’s all been God’s grace”. How then are we going to carve our unique personalities to fulfil God’s purposes? How to stimulate Agape love in our marriages? The fulfilment of these vows is made possible only with God’s help.

### When Love Overflows

1. You accept your spouse easily not only in better conditions, but also in worst conditions, with all his/her deficiencies.
2. Spouse’s confidence level increases as you encourage each other’s interests which improves his/her self-esteem.
3. You become content in your life, whether in rich or in poor conditions. You will be in a relaxed state and can adjust to any situation you face in your life.
4. You will be able to shoulder and balance additional responsibilities in sickness or in health conditions that come on your journey together. Tough times in a marriage make us stronger and more appreciative of the other person and enables us to delight in each other.
5. You stop complaining and start appreciating and you will become a blessing to others.
6. Your communication lines (both verbal and non-verbal) will be improved. You will be able to share your thoughts and feelings with your spouse without any fear or insecurity.
7. You will consciously look for times to be together. Your stress levels keep decreasing as your companionship keeps increasing.


### When Love Dries Up

1. You constantly criticize your spouse using the terms ‘never’ and ‘always’
2. You stop treating each other like friends. You pull back often due to a fear of being rejected or attacked.
3. You behave in hurtful and cruel ways with your partner.
4. You throw back an excuse for every concern without taking responsibility.
5. You linger longer outside so that you go home late.
6. Instead of communicating and praying, you begin to think how else you can resolve the problem.
7. You stop discussing by thinking that change is impossible. (Couples who care still fight with the problems without accusing one another.)

### Conclusion


The family is very important in the plan of God. If Christian couples forget these vows and don’t live up to them, spouses do not love each other, children are not nurtured in godly values, and homes are not centred on Christ, we can never reach the world with the gospel. On the other hand, if we cultivate these things, and pursue them wholeheartedly, our love grows richer and deeper, and our lives become tastier and happier, more satisfying as the years go by. All our gifts and potentials will be fused together for the extension of the kingdom of God.

**- Ch. Moshe Babu**
OU Zone, Hyderabad









# జాన్ బన్యన్

**(1628 - 1688)**

'యాత్రికుని ప్రయాణం' పుస్తక రచయితగా ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఆంగ్ల రచయిత మరియు క్రైస్తవ ప్రబోధకుడు జాన్ బన్యన్. అతడు చేసిన ప్రసంగాలతో పాటు దాదాపు 60కి పైగా శీర్షికలు రాసాడు. బన్యన్ బెడ్‌ఫోర్డ్ సమీపంలోని ఎల్ట్‌సో గ్రామంలో జన్మించాడు. పాఠశాల విద్యను మాత్రమే అభ్యసించిన బన్యన్ తన 16 ఏళ్ళ వయసులో ఇంగ్లీష్ అంతర్యుద్ధం సమయంలో సైన్యంలో చేరాడు. మూడేళ్ల తర్వాత తిరిగి వచ్చి తన తండ్రి వద్ద నేర్చుకున్న టింకర్ వ్యాపారాన్ని చేపట్టాడు. వివాహానంతరం మతం పట్ల ఆసక్తిని పెంచుకొని బెడ్‌ఫోర్డ్‌లోని నాన్-కన్ఫర్మిస్ట్ గ్రూప్‌లో సభ్యునిగా చేరాడు. ఆ తర్వాత బోధకుడయ్యాడు. ఈ గ్రూపు సభ్యుల స్వేచ్ఛను అప్పటి చక్రవర్తి తగ్గించడంతో బన్యన్ అరెస్ట్ చేయబడ్డాడు. బోధకునిగా తన ప్రసంగాలను కొనసాగించడంతో సుమారు పన్నెండు సంవత్సరాలు జైలు జీవితం గడిపాడు.

ఈ సమయంలోనే 'గ్రేస్ అబౌండింగ్ టు ది చీఫ్ ఆఫ్ సిన్నర్స్' అనే ఆత్మకథను మరియు 'యాత్రికుని ప్రయాణం' అనే పుస్తకాలను రచించాడు. అవి కొన్ని సంవత్సరాల వరకు ప్రచురింపబడలేదు. 'యాత్రికుని ప్రయాణం' అనే పుస్తకం లో ఒక క్రైస్తవ విశ్వాసి దేవుని మార్గంలో నడిచే విధానాన్ని అనేక రూపకాల ద్వారా వివరించాడు. ఇది పాఠకులచే ఎంతో ఆదరించబడింది. బైబిల్ తర్వాత దాదాపు రెండు




బెడ్‌ఫోర్డ్ సమీపంలోని ఎల్ట్‌సో లోని బన్యన్ జన్మస్థలం

వందల భాషలలో ముద్రింపబడి రెండవ అతిపెద్ద పాఠకుల ఆదరణ పొందిన పుస్తకంగా చెప్పుటలో అతిశయోక్తి లేదు. 'యాత్రికుని ప్రయాణం' ఇంగ్లీష్ సాహిత్యంలోనే మొట్టమొదటి నవల. సాహిత్య కోణంలో కంటే ఈ పుస్తకం విశ్వాసి క్రైస్తవ జీవితాన్ని సువార్త సత్యం పట్ల మేల్కొలుపును మరియు పరలోక పట్టణానికి చేరాలనే ఉత్సుకతను విశదీకరిస్తుంది.

జైలునుండి విడుదల అయిన తరువాత రచయితగా, బోధకునిగా బెడఫోర్డ్‌లో కొంత కాలం గడిపి లండన్ వెళ్ళినప్పుడు తన 59 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఆయన రచించిన 'యాత్రికుని ప్రయాణం' ఆంగ్ల భాషలో ఎక్కువగా ప్రచురింపబడిన పుస్తకాలలో ఒకటిగా మారింది. బన్యన్ మరణించిన 250 సంవత్సరాల తర్వాత 1938 నాటికి 1300 సంచికలు ముద్రించబడ్డాయి.

### బాల్య జీవితం

జాన్ బన్యన్ 1628లో థామస్ మరియు మార్గరెట్ బన్యన్ దంపతులకు బెడ్‌ఫోర్డ్‌షైర్‌లోని ఎల్స్టోలో జన్మించాడు. అతని తండ్రి లోహపు వస్తువులను సరిచేసే (టింకర్) వ్యాపారి. ఎల్ట్‌సో గ్రామంలో వారికి చాలా తక్కువ ఆస్తులు మాత్రమే ఉండేవి. తన బాల్యంలో బన్యన్ పీడకలలతో బాధపడ్డాడు. అతడు ఆ దినాలలో ప్రసిద్ధ కథలను చౌకగా కొని చదివేవాడు. 1644లో అతడు తన తల్లి మరియు సోదరిని కోల్పోయాడు. తన 16వ ఏట సైన్యంలో చేరాడు. అతడు సైన్యంలో ఉన్నప్పుడు జరిగిన సంఘటనలను ఈ విధంగా రాశాడు – నేను సైనికుడిగా ఉన్నప్పుడు ఇతరులతో కలిసి ఒక ప్రదేశానికి ముట్టడి చేయడానికి వెళ్లాను. నేను వెళ్ళిన సమయంలో ఒకరు నా గదిలోకి వెళ్లాలని కోరినప్పుడు అనుమతించాను. అతడు నా స్థానంలో ఉన్నప్పుడు శత్రువులు వచ్చి దాడి చేయగా తలపై బుల్లెట్ గాయాలతో కాల్చబడ్డాడు.




బన్యన్ యొక్క సైనిక సేవ అతనికి సైనిక భాషపై పరిజ్ఞానాన్ని అందించింది. దీనిని తాను రచించిన 'ది హోలీ వార్' అనే పుస్తకంలో అతడు ఉపయోగించాడు. సైనికునిగా ఉన్నప్పుడు అతడు భక్తిహీనుడుగా జీవించాడు. దాదాపు మూడు సంవత్సరాలు సైన్యంలో గడిపిన తరువాత ఎల్ట్‌సో కి తిరిగి వచ్చాడు.

### వివాహ జీవితం

సైన్యం నుండి వచ్చిన రెండు సంవత్సరాలకు వివాహం చేసుకున్నాడు బన్యన్. అతని భార్య ఎంతో గుణవంతురాలు. ఆమె తనతో పాటు తండ్రి ఇచ్చిన 2 పుస్తకాలను వారసత్వంగా తెచ్చుకున్నది. అవి ఆర్థర్ డెంట్ రాసిన 'ప్లెయిన్ మ్యాన్స్ పాత్‌వే' మరియు లూయిస్ బ్రెయిలీ రాసిన 'ప్రాక్టీస్ ఆఫ్ పైటి'. వీరు ఎంతో తక్కువ గృహోపకరణాల తో తమ సంసార జీవితాన్ని మొదలు పెట్టారు. వారికి 1650లో మేరీ అనే కుమార్తె జన్మించింది. ఆమె అంధురాలు. ఆ తరువాత ఎలిజబెత్, థామస్ మరియు జాన్ అనే ముగ్గురు బిడ్డలు జన్మించారు.

బన్యన్ ఒక యువకుడిగా ఆదివారం జరిగే ఆటలు మరియు డాన్సింగ్ కార్యక్రమాలను ఆస్వాదించేవాడు. ఒక

ఆదివారం నాడు అతడు ఆడుతున్న సమయంలో 'నీవు నీ పాపాలు వదిలి స్వర్గానికి వెళ్తావా? లేదా నీ పాపలతో నరకానికి వెళ్తావా? అనే స్వరం విన్నాడు. బన్యన్‌కు మతంపై అనేక సందేహాలు, భయాలు ఉన్నాయి. తన పాప స్థితిపై అపరాధ భావనతో తరువాత కొన్ని సంవత్సరాలు బన్యన్ తీవ్రమైన ఆధ్యాత్మిక సంఘర్షణకు లోనయ్యాడు. ఈ సమయంలో అతనికి బెడ్‌ఫోర్డ్ ఫ్రీ చర్చ్ సభ్యులు పరిచయమయ్యారు.

మాజీ రాయలిస్ట్ ఆర్మీ ఆఫీసర్ జాన్ ఫోర్డ్ నాయకత్వంలోని నాన్‌కన్‌ఫార్మిస్ట్ గ్రూప్ బ్రెడ్‌ఫోర్ట్‌లో సమావేశమయ్యింది. ఆ గ్రూపులో సభ్యునిగా చేరిన బన్యన్ వారి ప్రేరణతో చర్చి మరియు ఇతర గ్రామీణ ప్రాంత ప్రజలకు బోధించడం ప్రారంభించాడు. 1656లో తన కుటుంబాన్ని బెడ్‌ఫోర్డ్ తీసుకొని వచ్చి తన మొదటి పుస్తకం 'గాస్పల్ ట్రూత్స్ ఓపెన్డ్' అనే పుస్తకాన్ని ప్రచురించాడు. 1658లో బన్యన్ భార్య మరణించింది. అప్పటికి అతనికి అంధురాలైన కుమారైతో సహా నలుగురు పిల్లలు ఉన్నారు. ఒక సంవత్సరం తరువాత ఎలిజబెత్ అనే మహిళను వివాహం చేసుకున్నాడు బన్యన్.

1660లో రాచరికం పునరుద్ధరించబడింది. మతస్వేచ్ఛ తగ్గించబడింది. బన్యన్ బోధించే సమయంలో అతనిని అరెస్టు చేసి స్థానిక మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. చర్చి వద్ద కాకుండా బయట సభ్యులతో కలిసి బోధించడాన్ని చట్టవిరుద్ధంగా ప్రకటించారు. అతనికి మూడు నెలల జైలు శిక్షను విధించారు. బోధనను వదులుకోవడానికి బన్యన్ నిరాకరించడంతో అతనికి జైలు శిక్షను 12 సంవత్సరాలు పొడిగించారు. దీని కారణంగా అతని కుటుంబం ఎన్నో కష్టాలను ఎదుర్కొంది. బన్యన్ అరెస్ట్ అయిన సమయంలో అతని భార్య ఎలిజబెత్ గర్భవతి. అప్పటికీ నలుగురు పిల్లలు వారిలో ఒక కుమార్తె అంధురాలు. కుటుంబ పోషణ కొరకు ఆమె షూలేస్‌లు తయారుచేసేది.

## చెరసాల జీవితం

బన్యన్ తన 12 సంవత్సరాల జైలు శిక్షను బెడ్‌ఫోర్డ్ కౌంటీ గాల్ లో గడిపాడు. జైలు అధికారులు కొన్ని సందర్భాలలో అతనిని బయటకు వెళ్ళడానికి అనుమతించేవారు. అతడు బెడ్‌ఫోర్ట్ సమావేశానికి హాజరయ్యి బోధించడం కూడా చేయగలిగాడు.

జైల్లో బన్యన్ వద్ద బైబిల్ మరియు జాన్ ఫాక్స్ అమరవీరుల పుస్తకం, కొంత రాసే సామాగ్రి ఉండేవి. అతడు అక్కడ ఉన్న సమయంలోనే 'గ్రేస్ అబౌండింగ్' అనే పుస్తకాన్ని రచించాడు. 'యాత్రికుని ప్రయాణం' పై పనిని ప్రారంభించాడు. ఇంతే కాకుండా అనేక కరపత్రాలను వెలువరించాడు. అవి అతనికి కొంత డబ్బును సంపాదించడానికి సహాయపడ్డాయి. ఆ తర్వాత దేశంలో మత సహనం పెరిగింది. 1672లో రాజు నాన్‌కన్ఫార్మిస్టులనందరినీ విడుదల చేశాడు. ఆ తర్వాత బోధించడానికి లైసెన్స్ కూడా పొందాడు.

## చివరి దినాలు

1672లో జైలు నుండి విడుదలైన తర్వాత అతడు తన పూర్తి సమయాన్ని రాయడానికి మరియు బోధించడానికి కేటాయించాడు. గుర్రం పైన ప్రయాణిస్తూ బెడ్‌ఫోర్డ్ షైర్ చుట్టు ప్రక్కల ప్రదేశాలలో సువార్తను ప్రకటించేవాడు. ప్రజలు అతనిని ఆప్యాయంగా 'బిషప్ బన్యన్' అని పిలిచేవారు. అతని ఖ్యాతి లండన్ వరకు వెళ్ళింది. అక్కడ లార్డ్ మేయర్ జాన్ షార్డర్ అతనికి స్నేహితుడయ్యాడు. అతడు రచించిన 'యాత్రికుని ప్రయాణం' ప్రచురించబడి ప్రజాదరణ పొందింది. ఆ తర్వాత అతడు కొన్ని వివాదాల్లో చిక్కుకున్నాడు. అవి అతనిని ఎంతో కృంగదీశాయి. 1688లో లండన్‌కు వెళ్ళుతూ తుపానులో చిక్కుకొని జ్వరంతో అనారోగ్యంతో ఆగస్టు 31న మరణించాడు. లండన్లోని బన్హిల్ ఫీల్డ్‌లో అతనిని సమాధి చేశారు. అతని భార్య ఎలిజబెత్ 1691 లో మరణించింది. అతని స్మారక చిహ్నాలు బెడ్‌ఫోర్డ్ మరియు లండన్‌లో నెలకొల్పారు




## ముగింపు

బన్యన్ జీవించిన కాలంలోనే 61 పుస్తకాలు ముద్రించబడ్డాయి. బన్యన్ మరణించిన తర్వాత అతడు రచించిన 'యాత్రికుని ప్రయాణం' 1,00,000 కాపీలు ముద్రించబడ్డాయి. దాదాపు 1300 సంచికలు వెలువడినాయి. అతని రచనలు ఒకప్పుడు అతనికి విరోధులుగా ఉన్న 'చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్' వారిచే ప్రశంసించబడ్డాయి. అతని రచనల ద్వారా ప్రభావితమైన రచయితలలో సి.ఎస్.లూయిస్, నథానియల్ హేథ్రోన్, చార్లెస్ డికెన్స్, లూయిసా మే ఆల్కాట్ మరియు జార్జ్ బెర్నార్డ్ షా ఉన్నారు. 1976లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ అతని రచనల క్రొత్త ఎడిషన్‌లను తీసుకువచ్చింది. బన్యన్ రచనలలో ముఖ్యంగా 'యాత్రికుని ప్రయాణం' నాటికలు, ఫిల్మ్, టివి మరియు రేడియో ద్వారా విస్తృత ప్రజాదరణ పొందింది. గొప్ప విద్యావంతుడు కాకపోయినప్పటికి ప్రపంచ పాఠకుల అభిమానాన్ని తన పుస్తకం 'యాత్రికుని ప్రయాణం' ద్వారా పొందగలిగాడు జాన్ బన్యన్.

**– రూత్ వినయ్**, రంగారెడ్డి జిల్లా

Here is the book which helps you to succeed as a mentor...






Title : MENTORING
Author : Bobb Biehl
Pages : 231
Publishers : Authentic Books, Logos Bhavan, Secendrabad
Cost : 149/-

## Introduction

'Mentoring' is one of the most practical books for effective mentoring written by Bobb Biehl.

Today many of us talking about mentoring and wanted to be a good mentor, but we are stuck on the practical aspect of making this happen. And many ask on how to be a mentor or find one, and what is to be done or known about mentoring. This book on Mentoring by Bobb Biehl aims to deal with these issues and it is a great tool for our context. In "Mentoring" Bobb Biehl discusses thoroughly what mentors should do and shouldn't do, the nature of the mentor relationship, the most common roadblocks to effective mentoring, and more to help us succeed as mentor.

## Summary of the Book

The author has divided the entire book into eight parts and in each part he explains one aspect of Mentoring in an orderly fashion. In each chapter he coveres some of the basic how-tos of the mentoring process.

In part One, he discusses how mentoring makes all the difference in the World

and the significance of mentoring historically, in the present context as well. Here he highlights two major things.

Mentoring is the relational glue that can bond generation to the previous and the next. Mentoring is the bridge that will connect, strengthen and stablize future generations of Christians in an increasingly complex and threatening World.

In part Two, he talked about ABC's of mentoring, where he discussed what mentoring is and what is not mentoring. He clearly says that mentoring is a lifelong relationship in which a mentor helps a protégé reach her/his God-given potential. He clarifies that mentoring is not evangelism or discipleship, it is not an apprentice, big brother, or coaching relationship. It is neither modeling nor based on matching. He also clarifies some of the important misconceptions about mentoring in detail. Then he dealt with the most frequently asked questions about mentoring beautifully. Later he discusses 'anyone can mentor, but not everyone should and he also gives some warning about mentoring with opposite sex, having non-Christian mentor, etc.,

In part Three, he talks about the primary benefits of having mentor especially professional, emotional and developmental benefits.

In part Four, he discusses about a protégé perspective; what to look for in a mentor, finding and approaching a mentor, how to be a great protégé, thanking mentors, and honoring mentors who are already in heaven.

In part Five he discusses Mentor's Perspective; what to look for in a protege, finding and approaching a protege, how to be a great mentor, and special instructions to the mentors.

In part Six, he gives a big picture of the Implications of developing leaders for the next century and of its desperate need in the Church of the future.

In part Seven, he talks about the futurer of mentoring and exhorts the readers to consider making mentoring as your personal dream.

In Part Eight, he gives additional sources to maximize our mentoring ability.

## Conclusion

Today there are many of us interested in mentoring as in being mentored. Here is a great opportunity to read this wonderful book to read and learn to become involved in effective and powerful mentoring. I humbly and strongly recomend this book to read all our graduates and senior students.

## About the Author

*Bob Biehl was a member of Board of Directors of Focus on the Family, Liquid Metal, Executive Staff of Wolrd Vision International. He graduated from Michigan State University in Psychology and master's degree in Counseling.*

- **Gabriel**, Staff
Hyderabad

# కవితా సంపుటి

## క్రిస్మస్ – మానవునిపై దేవుని ప్రేమ

ఆకాశమును మించిన
అవధులు లేని ప్రేమ
పశువుల పాకలో ప్రభవించి
పాపలోకాన్ని పలకరించింది

దైవ ప్రేమ దాసుని రూపం దాల్చింది
మహిమ వదిలి
మానవరూపియై
మహిలో జన్మించింది

తరాల పాప బానిసత్వాన్ని
విశ్వాస సత్యంతో విడుదల చేసింది
అంతరాల తారతమ్యాన్ని
అంతరింప జేసింది

పాపలోకానికి పరిశుద్ధతను
పరిచయం చేసింది
పాప ప్రాయశ్చిత్తానికి
రక్త ప్రోక్షణ చేసింది
చారిత్రక మరణమై
సమాధిని గెలిచింది

అనర్హులందరికీ ఆహ్వానం పలికి
అంగీకరించిన వారిని అక్కున చేర్చుకుంది
పశ్చాత్తాపానికి కిరీటం పెట్టింది
విశ్వాసానికి విజయం ఇచ్చింది

సత్యాన్వేషణకు ముగింపు పలికి
తానే సత్యరూపమై నిలిచింది
ఆ అమూల్యమైన త్యాగానికి
ఆంక్షలు లేని ఆ ప్రేమకు
ఆశ్చర్య, ఆనందభరితమైన
మనిషి హృదయం తలవంచింది
మనసారా అంకితమయింది

– రక్షణ శీలం,
కొత్తగూడెం

## క్రీస్తు అభయాస్త్రం

అపవాది చేతిలో ఓడినప్పుడు ...
ప్రకృతి ప్రళయంలో చిక్కినప్పుడు ...
పడవ మునిగి ప్రమాదాల అంచుల్లోకెళ్ళినప్పుడు ...
పనితనం, ప్రయాస విఫలమైనప్పుడు ...
శుభకార్యంలో లోటు కగిలినప్పుడు ...
పోషణ (ఆహారపు) కొరత తీరనప్పుడు ...
(పాపపు) కుష్టు నిన్ను వదలనప్పుడు ...
పక్షవాతంతో పడి లేవనప్పుడు ...
గ్రుడ్డి బ్రతుకు వెలగనప్పుడు ...
చీకటి (రహస్య) బ్రతుకే మిగిలినప్పుడు ...
వైద్యం కందని రోగం కుదరనప్పుడు ...
ఒంటరివై కృంగినప్పుడు ...
కలతలనేకం మిగిలినప్పుడు ...
జీవిత సత్యం తెలియనప్పుడు ...
మరణం అంచుల్లోకి వెళ్ళినప్పుడు ...

అవసరత ఏదైనా
పరిస్థితి ఎటువంటిదైనా
ప్రభువా అని పిలువు
నీ భారాన్ని ఆయనకు అప్పగించు
నమ్మిక మాత్రం ఉంచు
ఎందుకంటే... ఆయన నమ్మదగినవాడు

వినకుండా ఉండడానికి
ఆయన చెవులు మందం కాలేదు
చేయకుండా ఉండటానికి ఆయన చేతులు కురుచకాలేదు
నమ్మిక మాత్రం ఉంచు
ఆయన నమ్మదగినవాడు
ఆపత్కాలంలో కూడా

భయపడకు,
ఇదే... శుభవార్తలోని ఆంతర్యం
ఇదే... ఆయనిచ్చే అభయాస్త్రం!!!

– యం.యాదగిరి
నారాయణపేట జిల్లా



# TESTIMONY

***"Oh God, here's my Bible, here's my money, here's me. Use me, God."***

***- Gladys Aylward***

Hello! My name is Phebe. I was born and brought up in Hyderabad. I'm the eldest of the two children in our family. We both were raised in a healthy, Christian environment.

Growing up, I was mostly influenced by the lives of my parents, grandparents and my Sunday school teacher and accepted Jesus Christ as my personal saviour while I was in my seventh class.

At a very young age, books became my best friends and The Bible was my most favourite. I'd spend hours going through my mum's collection of biographies and testimonies of many great men and women of God. I particularly enjoyed reading missionary biographies and often while reading those books, I'd imagine myself working among the less privileged.

Though I accepted Jesus as my personal saviour in my seventh standard, I lacked the assurance of salvation every time I stumbled in faith and I would feel the need to offer the salvation prayer each of those times. I realised later during my intermediate days in one of the Evangelistic camps that I attended that salvation is a one-time event but sanctification is a continual process. In 2012, I was invited to the bible study group (metro students) in Tarnaka and soon became a part of it. It has played an important role in many of my learnings.

At the age of 20, I lost my father to a heart attack. Though I was strong for a few months with the comfort God has given and the support from family and friends, I became emotionally weak in the following months. I was physically sick for over three months and the doctors declared that it was due to stress as all the test results came back normal. During this period, I've developed terrible anxiety of hospitals, social anxiety, insomnia, lack of appetite and I'd suffer from anxiety attacks due to the smallest of triggers. It progressed to

mild depression but God has so wonderfully helped me out of it. He surrounded me with the right people among my family and friends who identified me going through a problem, offered their time and with their help I learned how to manage my anxieties. Attending the Bible studies during those days strengthened me immensely. The most difficult part would be dealing with my thoughts. As helpful as people around me were, they are only helpful to an extent. So, I started depending on God whenever anxiety would try to suck me back into the spiral as per Psalms 56:3, "When I am afraid, I put my trust in you". There are still some days when it is very difficult but God has been very faithful to me throughout my journey with anxiety and depression. The journey with the Lord has become much more realistic where I pray and keep my anxieties before my Lord and he answers through the Word and alleviates all my worries claiming Philippians 4:6-7, "do not be anxious about anything, but in everything by prayer and supplication with thanksgiving let your requests be made known to God. And the peace of God, which surpasses all understanding, will guard your hearts and your minds in Christ Jesus".

Even though there were several instances where I couldn't understand what was happening, but now as I look back, I can surely say that God has been very present and has put together each and every detail of my life in a beautiful manner. Through all the events in my life, God has pruned me into the person that I am today. Even though there were several instances where I forsook God's presence, He has lovingly guided me back into his loving embrace. In 2017, when I attended SMTC, God spoke to me through Jeremiah 1:4-9 saying that He chose me. I believe God has great plans for me and I want to be available whenever he calls me. In that camp, I made a commitment to be more active in my church and be available and take decisions through prayer.

Honouring my commitment, I started volunteering in my Sunday school and now I teach beginners. I also am a leader for the teens in my church Under the guidance of my pastor and other mentors, God has allowed me to be a part of mission trips and witness changes among the tribals as a result of showing them God's love.

Till now, God has been faithful in my life and I want to live a life faithful to my God till my last breath bringing glory to him through my walk and talk. I do not know of the trials that await me or the challenges that lie in wait for me. I am a person with many shortcomings and weaknesses. But I want my God to receive glory even in my weaknesses and to see greater things through prayer.

**- Phebe,** Pharm.D

**Sanathnagar**

ఫోకస్



# నాగర్ కర్నూల్






## General Information

| | |
|---|---|
| **Nature of the Centre** | : PG |
| **Nature of the EU** | : Unreached centre |
| **No. of Colleges** | : 18 |
| **Total Student Population** | : 12000 (approx.) |
| **Key Institutions** | : Govt. Degree College of Science, Sadhana Degree College, Vishwavikas Degree College, Pragathi College of Education, Sri Sai PG College |
| **No. of Believing Students** | : Nil |
| **No. of Graduates** | : 2 (Mr. Daniel, Bank Employee, Mrs. Nalini, Asst. Prof. In Agriculture) |
| **No. of Prayer Partners** | : 4 (2 families +2 graduates) |



2006 – 2011 వరకు బ్రదర్ కృపాదానం కుటుంబంగా నాగర్‌కర్నూల్‌లో ఉన్నారు. వీరి కుటుంబంతో పాటు గోదావరిఖని నుండి ఎంబీఏ చదవడానికి వచ్చిన బ్రదర్ మధు, బి.ఎడ్ చదవడానికి వచ్చిన సిస్టర్ ప్రభ (కరీంనగర్) కొంత కాలం పనిచేశారు. క్రిస్మస్ సందర్భంగా సువార్త ప్రకటించబడింది. గాస్పల్ ప్రోగ్రామ్స్ కూడా జరిగాయి. బ్రదర్ కృపాదానం బదిలీ కావడం, విద్యార్థులకు చదువు అయిపోవడం వలన పరిచర్య ఆగిపోయింది. మళ్ళీ 2017 నుండి 2019 వరకు బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్న బ్రదర్ ప్రసాద్ (రాజమండ్రి) పరిచర్యను కొనసాగించారు.

ప్రస్తుతం సిస్టర్ నళిని (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ అగ్రికల్చర్) మరియు కొత్తగా వచ్చిన బ్యాంక్ ఉద్యోగి బ్రదర్ డానియేల్ (కర్నూల్) నాగర్ కర్నూల్‌లో ఉండి పరిచర్య చేస్తున్నారు.

**స్తుతించండి**

1. గతంలో పనిచేసిన గ్రాడ్యుయేట్స్ వలన ఆ ప్రాంతంలో సువార్త ప్రకటించబడింది.
2. కళాశాల విద్యార్థులు, హాస్టల్ విద్యార్థులు సువార్తను వినిన దానిని బట్టి.
3. ఇద్దరు గ్రాడ్యుయేట్స్ అక్కడ ఉన్నందుకు


**ప్రార్థించండి**

1. అక్కడ ఉన్న గ్రాడ్యుయేట్స్ దర్శనం కలిగి పనిచేయులాగున.
2. ప్రేయర్ పార్ట్‌నర్స్‌గా ఉన్న గ్రాడ్యుయేట్స్ క్రమంగా ప్రార్థించునట్లు.
3. నాగర్ కర్నూల్ రెవెన్యు డివిజన్ ఇన్‌చార్జ్‌గా ఉన్న బ్రదర్ శామ్యూల్ జాన్ దర్శనం కలిగి చక్కటి ప్రణాళికతో పనిచేయునట్లు
4. స్థానిక విద్యార్థుల పరిచయాల కొరకు.
5. భారం కలిగిన విద్యార్థులను, గ్రాడ్యుయేట్లను దేవుడు అక్కడికి పంపునట్లు .
6. అక్కడ స్థానిక సంఘాలలో ఇ.యు సండేలు జరుపబడునట్లు .
7. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న Govt. Degree College of Science, Sadhana, Vishwavikaas Degree colleges, Sri Sai PG college కొరకు, Pragathi B.Ed college కొరకు ప్రార్థించండి.
8. స్థానిక సంఘ కాపారులు ఇ.యును అర్థం చేసుకొనునట్లు.
9. కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్ కర్నూల్, బిజినపల్లిలో ఉన్న గ్రాడ్యుయేట్స్ క్రమంగా ఇజియఫ్ కలిగి ఉండునట్లు
10. నాగర్ కర్నూల్‌కు దగ్గరలో ఉన్న పాలెం అగ్రికల్చర్ కళాశాల కొరకు ప్రార్థించండి.



– కె.వెంకటస్వామి,
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్
మహబూబ్‌నగర్

# డిసెంబర్'20 పజిల్
## దానియేలు (9-12 అధ్యాయాలు)



**అడ్డం:**

4. క్రీస్తు విరోధి ప్రతి దేవత మీదను ఇంక ఎవరి మీద గర్వంగా మాటలాడి ఉగ్రత సమాప్తి  అగువరకు వృద్ధిపొందును?
5. ఎవరైతే అనేకులను దేవుని వైపు త్రిప్పుతారో వారు దేనివలె నిరంతం ప్రకాశించెదరు?
7. ఎప్పటి వరకు నిలకడగా ఉంటే కాలాంతమందు మన వంతులో నిలుస్తాం?
8. దానియేలును దర్శనములో చెప్పబడిన మాటలు మరుగుచేసి అంత్యకాలము వరకు ఈ గ్రంథాన్ని ముద్రించాలి అని చెప్పిన దూత పేరు? (కుడి నుండి ఎడమకు)
10. ఎవరు ఆకాశమండలములోని జోత్యులను పోలినవారై ప్రకాశించెదరు?
12. ఇశ్రాయేలియులందరు దేనిని అతిక్రమించి దేవుని మాట వినక తిరుగుబాటు చేశారు? (కుడి నుండి ఎడమకు)

**నిలువు:**

1. దేవుడు సమస్త కార్యముల విషయమై ఎలాంటివానిగా ఉంటాడు?
2. దేవుడు తన దాసులను ఎవరి ద్వారా ఆజ్ఞలు ఇచ్చి నడుచుకోవాలని సెలవిస్తాడు?
3. దానియేలుకు కలిగిన దర్శనంలో గొప్ప యుద్ధము జరుగు సంగతిని గ్రహించి ఎంతకాలం  దు:ఖపడెను?
6. దేని వలన దానియేలుకు వేదన కలిగి తన బలం తొలిగిపోయెనని తలంచెను? (క్రింద నుంచి పైకి)
7. ఎప్పుడు దక్షిణ దేశపు రాజు క్రీస్తు విరోధితో యుద్ధం చేయును?
9. ఏ పట్టణము దేవునికి ప్రతిష్ఠితమైన పర్వతము?
11. దేవుని పక్షాన యుద్ధము చేము దూత పేరు? (క్రింద నుంచి పైకి)

– డి.రాము, కాటారం

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦



# కోశాధికారి కలం నుండి ...

**"ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16).**

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు!!! గొప్ప దేవుడు నశించిపోతున్న మనలందరిని రక్షించడానికి తన అద్వితీయ కుమారుడిని బహుమానంగా ఇచ్చాడు. గత సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం ఎంతో ప్రత్యేకమైనది. ఈ మహమ్మారి దినాలలో ఆయన చూపిస్తున్న కృపకై కృతజ్ఞతతో ఈ క్రిస్మస్ సంతోషాన్ని యేసు క్రీస్తు గురించి తెలియని వారితో పంచుకుందాం.

దేవుని దయవలన నవంబర్ 2020 మాసంలో రాష్ట్ర కోశాధికారుల సమావేశం మరి ముఖ్యంగా థ్యాంక్స్ గివింగ్ మీటింగ్ చాల చక్కగా జరిగింది. రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది హాజరై దేవునిని ఎంతగానో స్తుతించారు. దేవునికే మహిమ! సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు తీసుకోవడం జరిగింది:

1. రాష్ట్రంలో దాదాపుగా 100 ఇ.జి.యఫ్‌లు ఉంటే 76 ఇ.జి.యఫ్‌లు మాత్రమే క్రమం తప్పకుండ పంపిస్తున్నాయి, మిగిలిన వారు కూడా తప్పకుండా క్రమంగా పంపించగలరు.
2. మన రాష్ట్ర బడ్జెట్ రూ.7,70,000 ఉండగా మనకు ఇంకా రూ.6,50,000 మాత్రమే కాంట్రిబ్యూషన్స్ వస్తున్నాయి. దీనిని అందరు గమనించి తగిన విధంగా స్పందించగలరు.
3. కోవిడ్-19 మహమ్మారి వలన 2019-20 బడ్జెట్‌నే 2020-2021 లో కూడా కొనసాగించడం జరుగుతుంది. ఇబ్బందికరమైన పరిస్థితి ఏమిటంటే చాల తక్కువ ఇ.జి.యఫ్‌లు మాత్రమే కాంట్రిబ్యూషన్స్ పెంచడం జరిగింది.

కాబట్టి మరొకసారి లోకల్ కమిటీలు దీనిని సీరియస్‌గా ఆలోచించి, వారి కాంట్రిబ్యూషన్స్ పెంచవలసినదిగా కోరడమైనది.

4. సంవత్సరంలో ఒక్కసారైనా వారి లోకల్ అకౌంట్స్‌ని జీరో బ్యాలన్స్ చేసి స్టేట్‌కు, నేషనల్‌కు పంపించ మనవి. ఈ సంవత్సరము 10 ఇ.జి.యఫ్‌లు మాత్రమే అలాగు చేసినవి. అంటే 10% మాత్రమే, మిగిలిన ఇ.జి.యఫ్‌లు కూడా తప్పకుండ అకౌంట్స్‌ని జీరో బ్యాలన్స్ చేసి పంపవసినదిగా కోరడమైనది.
5 స్టడీ సెంటర్ పనులు పూర్తి చేసుకొని మన స్టేట్ ఆఫీస్‌ను అక్కడకు బదిలీ చేయడం ద్వారా కొన్ని ఖర్చులు తగ్గించబడతాయి. ఇప్పుడు ఉన్న అవసరం రూ.21,00,000 గురించి అందరు ప్రార్థించాలని కోరడమైనది.
6. ఇ.యు కాంట్రిబ్యూషన్స్ ఇంకా 2% మాత్రమే ఉన్నది, అన్ని ఇ.యులు తప్పకుండా స్టేట్‌కు పంపించడం మొదలుపెట్టాలని, ఈ విషయములో లోకల్ ఇ.జి.యఫ్‌లు శ్రద్ధ తీసుకొని వారి ఇ.యులు కూడా గివింగ్‌ని ప్రాక్టీస్ చేసేటట్లు చూడాలి.
7 ప్రతి ఇ.యు/ఇ.జి.యఫ్‌లు తప్పకుండ త్రీడి గివింగ్ అంటే 50:40:10 నిష్పత్తిలో స్టేట్‌కు, నేషనల్‌కు మరియు లోకల్ పరిచర్యకు తప్పకుండ పంపడం ప్రాక్టీస్ చేయాలి.
8. ప్రతి లోకల్ అకౌంట్‌ను కనీసం 6 నెలలకు ఒక్కసారైనా ఆడిటింగ్ చేయాలి. ఇ.జి.యఫ్ అకౌంట్‌ని ట్రెజరర్, ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ; అదేవిధంగా ఇ.యు అకౌంట్‌ని ప్రెసిడెంట్, ట్రెజరర్ మరియు సీనియర్ అడ్వైజర్ చేయాలి.
9. యు.ఇ.యస్.ఐ నేషనల్‌కు పంపించే కాంట్రిబ్యూషన్ స్టేట్‌కు పంపిస్తే, అన్ని కలిపి ఒకేసారి నేషనల్‌కు పంపడం జరుగుతుంది. ఇప్పటి వరకు 45 ఇ.జి.యఫ్‌లు మాత్రమే పంపిస్తున్నాయని గమనించాలి. మిగిలిన ఇ.జి.యఫ్‌లు కూడా తప్పకుండా నేషనల్‌కు స్టేట్ ద్వారా కాంట్రిబ్యూట్ చేయాలని కోరడమైనది.

పైన చెప్పబడిన వాటిని ప్రతి ఇ.యు/ఇ.జి.యఫ్ గమనించి తగిన విధంగా స్పందించవలసినదిగా అందరం ప్రార్థిద్దాం.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. యు.ఇ.యస్.ఐ నేషనల్ ఏజియమ్ దేవునికి మహిమకరంగా జరిగినందుకు

**ప్రార్థించండి**

1. ప్రతి నెల బడ్జెట్ రూ.7.7 లక్షల కొరకు
2. మన ప్రియమైన స్టాఫ్‌కు ఇచ్చే క్రిస్మస్ గిఫ్ట్‌కు అవసరమైన రూ.1,75,000 కొరకు
3. స్టడీ సెంటర్ రెండవ దశ, మూడవ దశ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి కావలసిన రూ.21,00,000 కొరకు

ఇట్లు

క్రీస్తులో మీ సహోదరుడు

D. Anil Kumar

డి.అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| Nov-20 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 5,90,906.00 | Field Staff Salaries | 4,20,059.27 |
| Staff Support | 75,000.00 | Office Staff Salaries | 88,637.31 |
| | | Gratuity Fund | 13,970.60 |
| | | Missionary Upholders Trust | 7,300.00 |
| | | Office Rent | 13,000.00 |
| | | Repairs & Maintenance | 15,606.90 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Previous Deficit | 32,496.14 |
| | | Closing Balance | 30,835.78 |
| **Total** | **6,65,906.00** | **Total** | **6,65,906.00** |
| | | | - |
| UESI (Support from EGF's) | 1,95,800.00 | UESI | 1,95,800.00 |
| **Grand Total** | **8,61,706.00** | **Grand Total** | **8,61,706.00** |

# డిసెంబర్ సంబరం

నక్షత్రాలు పైకప్పుపై వేలాడతాయి
క్యారెల్స్ చప్పుళ్ళకి చీకటి నిద్ర లేస్తుంది

సువార్త సభల సమాచారం
ప్రతి గోడని స్పృశిస్తుంది
మైదానాలు మైకుల్ని మింగేస్తాయి

దుమ్ము పట్టిన బైబిళ్ళు
ఒళ్ళు విరచుకుంటాయి
ఇనాళ్ళు దాగిన క్రైస్తవ్యం
ఒక్క నెలలో విచ్చుకుంటుంది

సున్నం కొట్టిన సమాధుల్లో
విందులు వినోదాల
హవా కొనసాగుతుంది

కొత్త బట్టలేసుకున్న దేహాలు
చర్చి బిల్డింగ్‌కి దారి కట్టి
ప్రామిస్ కార్డులో భవిష్యత్తుని
వెదుక్కుంటాయి

సిలువ వేయబడని జీవితాలు
క్యాలెండరు తేదీల్లో జారిపోతూ
మరో డిసెంబర్ సంబరం కోసం
ఎదురుచూస్తుంటాయి

– డా. శంకర్ బాబు, సంగారెడ్డి

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.